జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 17 | జూన్ | 2025 | పేజీలు: 20

## తెలంగాణా గీతం నేడు నిత్యం ప్రతిధ్వనిస్తుంది

కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి

'జయహో తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

2









## లాభసాటి పంటల సాగుపై రైతులు
# దృష్టి సారించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం**

**9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ**

**రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు**

**రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కు ప్రణాళికలు**



**మెదక్ జూన్16(ప్రజాజ్యోతి):** లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ కార్యక్రమానికి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా వ్యవసాయ అధికారి, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి హాజరయ్యారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

## వైద్య కళాశాలలో సంస్కృతీ సంబరాలు

**వైద్య విద్యార్థులతో కలెక్టర్ నృత్యం**

**కలెక్టర్‌తో విద్యార్థుల ఆనందోత్సవం**





**నాగర్ కర్నూల్ జూన్16ప్రజా జ్యోతి:** కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్య విద్యార్థినిలు నిర్వహించిన కార్యక్రమంలో బాదావత్ సంతోష్ నృత్యం చేస్తూ విద్యార్థులను ఉత్తేజపర్చి మన సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంప్రదాయ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.కళాశాల విద్యార్థులు ..మిగతా 2లో

## ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలి

**బడి బాటలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 16(ప్రజా జ్యోతి):** ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడాలంటే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని సాధించేందుకు చదవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులకు బోధించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నందు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి కార్యక్రమాల నిర్వహణ గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువు చెప్పే ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవించాలని, సమాజం లో ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడాలంటే విద్యార్థులు అందరు బాగా ..మిగతా 2లో

## వైద్య కళాశాలలో సంస్కృతీ సాంబరాలు

**మొదటి పేజీ తరువాయి...**

సాంప్రదాయ బద్దంగా దుస్తులు ధరించి,సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు బాగా చదివి రాణించి ఉన్నత స్థస్థాయికి ఎదగాలని ప్రభుత్వం వైద్య విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకొని,ఎంబిబిఎస్ పూర్తి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి వైద్య విద్యార్థిపై ఉంటుందన్నారు.పట్టణాలలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ,గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని ఈ అసమానతలను తగ్గించడానికి గ్రామాలలో వైద్య సేవలందించడం ప్రతి ఒక్కరికి బాధ్యతను గుర్తు చేస్తుందని,వైద్య వృత్తి కేవలం డబ్బు సంపాదనకు సంబంధించినది కాదని అది ఒక సేవా వృత్తి అని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పవిత్రమైన బాధ్యత వైద్యులపై ఉంటుంది,బాధ్యతను గుర్తించి వైద్య సేవలు అందించాలన్నారు. విద్యార్థులు తమ చదువులో రాణించడానికి,మంచి వైద్యులుగా మారడానికి అవసరమైన లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తాను విద్యార్థిగా చదువుకుంటున్న సమయంలో కళాశాలలో ఇలాంటి వేడుకలను జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.కళలు సంప్రదాయ నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలను రాబోయే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.సాంస్కృతిక దినోత్సవం విద్యార్థులలో అవగాహన,ప్రతిభ ప్రదర్శించడానికి ఓ అవకాశం లభిస్తుందని,తద్వారా చదువుపట్ల మరింత ఆసక్తిని పెంపొంది స్తుందని కలెక్టర్ తెలిపారు. వైద్య విద్య ఒత్తిడితో కూడిందని విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు అవసరపడతాయన్నారు. ఈ వేడుక ద్వారా,విద్యార్థులు తమ సాంస్కృతిక వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించడానికి ప్రేరణ పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, నాగర్ కర్నూల్ డి ఈ ఓ స్వరాజ్యలక్ష్మి, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**

చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐసి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులలో తగిన సామర్థ్యాలు పెంపొందించడానికి కార్యక్రమం ఎంతో సహకరిస్తుందని వివరించారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా విద్యార్థులందరూ కృషి చేయాలని బాగా చదవాలని సూచించారు.. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ను తిలకించిన కలెక్టర్ స్పందించి తమ చిన్న నాటి ఉపాధ్యాయురాలు తార బాయి ని గుర్తు చేసుకున్నారు.. ఆమె చదువు చెప్పడం వల్లే నేను ఈ స్థాయి లో ఉన్నానని చిన్న నాటి జ్ఞాపకాల ను గుర్తు చేశారు. ఈ సంవత్సరం 10 వ తరగతి లో విద్యార్థులు బాగా చదివి 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాదించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన టిఎల్ఎం స్టాల్స్ ను సందర్శించి ఆ సామాగ్రి తయారుచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుక దేవి మండల విద్యాధికారి బాబు సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, ఎస్ ఎం సి చైర్మన్ విజయలక్ష్మి,వీరేశం, రామ్ మస్తా, సిఎమ్ఒ రజనికుమారి, ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచిముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఊరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.

గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.

రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.

ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు.

రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు.

ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు.

# తెలంగాణా గీతం నేడు నిత్యం ప్రతిధ్వనిస్తుంది

**కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి**

**'జయహెూ తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**

**హైదరాబాద్, జూన్ 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ అభివృద్ధిలో వాతావరణ పరిశుధ్యం పర్యావరణ పరిరక్షణ కూడా భాగమేనని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. ప్రభుత్వం మాత్రమే కాక ప్రజలు అందరూ తమ బాధ్యతగా భావించాలన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై గ్లోబల్ ఈవెంట్స్ నిర్వహణలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, 'జయహెూ తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరిగాయి. నాట్య గురువులు శ్రీపాద ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్, అనుష నేహా పట్నాయక్, తేజశ్రీ తదితరులు సంగీత గురువులు కళ్యాణి భువనేశ్వరి, శిరీష రమణి తదితరులు శిష్య బృందం తెలంగాణ ఉద్యమ పర్యావరణ పరిరక్షణ ప్రబోధిత జానపద శాస్త్రీయ నాట్యాలు గీతలతో వేదికను రస రంజితం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి పాల్గొని కళా కారులను సత్కరించి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు వాతావరణ కాలుష్యం పెరుగుతోందని దీనివల్ల పలు ఉపద్రవాలు సంభవించి కోట్ల జీవులకు ప్రాణ హాని కలుగుతోంది అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి వారూ ప్రతిన పూనాలి అని ఆయన చెప్పారు. జయ జయ తెలంగాణా గీతం నేడు తెలంగాణ నేలపై నిత్యం ప్రతిధ్వనిస్తుందని చెప్పారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థాపకుడు రమణారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సామాజిక ప్రయోజన కార్యక్రమాలు కళలు ద్వారా ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన జబర్దస్త్ నటుడు గడ్డం నవీన్ ను వేదికపై సముద్రాల వేణుగోపాలాచారి, లయన్ కదిరి వెంకట రమణారావు, చకిలం సుధాకర్, పటాస్ ప్రవీణ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు శ్రీపాద ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్ సర్వసుద్ధి, అనూష తమ్మినేని, నేహా పట్నాయక్, తేజశ్రీ, సంస్కృతి ముదుల్కర్, వందన మృదుల రాణి, సంగీత గురువులు నిమ్మగడ్డ కళ్యాణి, కెఎస్ఎల్.భువనేశ్వరి, శిరీష ఆత్మకూరు, రమణి జంధ్యాల, డాక్టర్ మజ్జి సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత పట్టణంకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందివ్వాలి


### మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్






**హుస్నాబాద్, జూన్ 16 (ప్రజా జ్యోతి):**చెత్త రహిత హుస్నాబాద్ పట్టణం కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. సోమవారం స్వచ్ఛతపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. 100 రోజుల కార్యక్రమ కార్యచరణలో భాగంగా బాయ్స్ హై స్కూల్ పక్కన ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ని శుభ్రపరచడం జరిగింది. అనంతరం నీటిని నింపి క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. డిపో రోడ్ లో రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి పోసి పూడ్చడం జరిగింది. పట్టణ ప్రజలకు అవగాహన కోసం పట్టణంలో వివిధ చోట్ల స్వచ్ఛతపై వాల్ పెయింటింగ్స్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి ఇవ్వాలన్నారు. తడి చెత్తతో ఇంటి వద్దనే ఎరువు తయారు చేసుకోవాలని సూచించారు. పొడి చెత్తను డిఆర్ సిసి కి, తడి చెత్తను కంపోస్ట్ కి తరలించి ఎరువు తయారు చేస్తామన్నారు. హానికరమైన చెత్తను ఇన్సినేటర్స్ ద్వారా ప్రాసెసింగ్ చేస్తామని తెలిపారు. టీ తాగేటప్పుడు పేపర్ కప్పులకు బదులు స్టీల్ గ్లాసులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు, టిఓ రోహిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, ఇంజనీరింగ్ సెక్షన్ వార్డ్ ఆఫీసర్ వెంకటేష్, వార్డ్ ఆఫీసర్లు, ఆఫీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు నాణ్యమైన విద్య



**చేర్యాల జూన్16(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య లభిస్తుందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. ఆయన కుమారుడు అశ్వంత్ ను సోమవారం ఆకునూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 6వ తరగతిలో చేర్పించారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుపేద తల్లిదండ్రులు సైతం వారికి ఎంత కష్టమొచ్చినా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని లక్షల్లో ఫీజులు కట్టి మరీ ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని, కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి ఉన్నత విద్యలు చదివి ఉద్యోగాలు పొంది అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు సకల సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆలోచన చేసి సర్కారు బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, అశోక్, సత్యనారాయణ, శ్రీశైలం, కవిత, పాషా, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు,రవీందర్, సంతోష్ రెడ్డి, శోభారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు సూర సంపత్, అమరగొండ అయ్యల్లం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తా

### సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి గ జనగాం రాజ్ కుమార్



**హుస్నాబాద్, జూన్ 16 (ప్రజా జ్యోతి):**పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తానని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి గా జనగాం రాజ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్ లకు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్ కేంద్రం గా పేరుకే దిన దిన అభివృద్ధి చెందుతున్న

పట్టణ కేంద్రమె కానీ ఇక్కడ పేద ప్రజల "ఆకలి గోసలు" మాత్రం కుటుంబాల్లో నిరంతరం కన్నీటిని ఉబికిస్తూ కాలం వెళ్ళదిస్తున్న తీరు ను వెల్లడించడం జరిగింది. పట్టణ పేదవారు రెక్కల కష్టం చేసుకోని బుక్కెడు బువ్వ తినే పని దొరక్క పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పట్టణం లోని పేద ప్రజలకు బ్రతుకు దెరువు చూపే విదంగా ఉపాధి హామీ పథకము అమలు చేసేలా

ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చొరవ చూపి హుస్నాబాద్ పట్టణం లోని పేద వారికీ బ్రతుకు దెరువు చూపాలని కోరారు. పేదవారి పక్షాన సీపీఐ గా ఎర్ర జండా ఎప్పుడు అండగా ఉంటుందని వారి హక్కుల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు.

## పాఠశాల మరమ్మతులకు ఆర్థిక సాయం అందజేత

### కాంగ్రెస్ నాయకులు ఎలకంటి వినోద్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 16:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో పాఠశాలలో పిల్లలకు నీళ్ల వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు అని అలాగే వంటశాల లో కరెంటు సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎలకంటి వినోద్ 5000 రూపాయల తన సొంత నిధులతో కేబుల్,సాటర్,పైపు, అదే విదంగా అంగన్వాడీ కీ కరెంట్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది,అడగగానే స్పందించి మరమ్మతులు చేయించిన వినోద్ కు ఉపాధ్యాయులు పిల్లలు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పనుతుల దత్తు,మాస్కూరి సత్య నారాయణ,గడ్డం సతీష్,స్కూల్ చైర్మన్ తాటి శ్రీనివాస్,సూరారం యాదగిరి, ఉపాధ్యాయులు పిల్లలు,గ్రామ ప్రజలు,తదితరులు ఉన్నారు,

## శభాష్ రవిరాజు ఉత్తమ్

### చదువుచెప్పే పాఠశాలలో కొడుకు చేర్పించిన ఉపాధ్యాయుడు

### అభినందించిన ఉపాధ్యాయులు, గ్రామ యువకులు



**జగదేవపూర్: జూన్ 16(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా రవిరాజు ఉత్తమ్ పనిచేస్తున్నారు. తను చదువు చెప్పుతున్న పాఠశాలలో సోమవారం తన కుమారుడు శర్వాన్శ్ రాజును 8వ తరగతిలో చేర్పించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రవిరాజు ఉత్తమ్ మాట్లాడుతూ తన పిల్లలని ఒకటవ తరగతి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి విద్యను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సరోజ మాట్లాడుతూ హిందీ ఉపాధ్యాయుడికి ప్రభుత్వ పాఠశాలలపై ఉన్నటువంటి నమ్మకానికి మిగిలిన ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, విజయ భాస్కర్ రెడ్డి, పరశు రాములు, బాలనర్సింహారెడ్డి, మల్లయ్య, స్వామి , సుకృత్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భవాని చంద్రమౌళి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయులు రంజిత్ , సౌజన్య, రాజు వట్టిపల్లి యువకులు వెంకటరామ్ రెడ్డి , విద్యాధర్ పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా హిందీ ఉపాధ్యాయుడుని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని తెలిపారు.

## రైతు నేస్తం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం



**జగదేవపూర్: జూన్ 16(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలోని జగదేవపూర్, మునిగడప మరియు తీగుల్ రైతు వేదికల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ నుండి ఎంపీడీవో రామి రెడ్డి , మునిగడప నుండి ఎంపీఓ ఖాజా మొహిద్దిన్, తీగుల్ నుండి మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఆధ్వర్యంలో సంబంధిత సంబంధిత ఏఈవో లు మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం



**చేర్యాల,జూన్16(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలో మంగళవారం రోజున విద్యుత్తు మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల 33/11 కేవీ మరమ్మత్తు పనుల నిమిత్తం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

## కొత్త పట్టదారు పాసు పుస్తకం తీసుకున్నవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేయటానికి చివరి తేదీ ఈ నెల 20

**గద్వాల జూన్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకున్న రైతులు రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం)కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుపుస్తకం గల రైతులు అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ పత్రాలను వారి వారి గ్రామ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణాధికారి కి ఈ నెల 20 తేది వరకు సమర్పించవచ్చని తెలిపారు.

భూ భరతి (ధరణి)పోర్టల్ లో నమోదు అయిన డిజిటల్ సంతకం గల రైతులు మాత్రమే

అర్హులు అని రైతుబంధు ప్రయోజనం పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని ఈ ప్రకటన ద్వారా ఆయన తెలియజేశారు.

# జూన్ 16 నుండి జులై 31 వరకు
# అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం




**అతిసార వ్యాధి, నివారణ చికిత్స కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్**

**మహబూబ్ నగర్ జూన్ 16 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** జూన్ 16 నుండి జులై 31 వరకు 45 రోజుల పాటు.అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేదిర బోయి తెలిపారు. కలెక్టర్ మాట్లా డుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లల లో అతిసార వ్యాధి ప్రబలకుండా నివారణలో బాగంగా పి.హెచ్.సి.లు,సబ్ సెంటర్ ల ద్వారా ప్రతి ఇంటికి ఓ.అర్.ఎస్.పాకెట్ లు, జింక్ టాబ్లెట్ లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా వైద్య డాక్టర్ కె.కృష్ణ మాట్లాడుతూ అతిసార వ్యాధి కారణంగా దేశంలో 4.8 శాతం పిల్లలు చనిపోతున్నారని తెలిపారు మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటిఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తారీకు నుంచి జులై 31 వ తారీకు వరకు ఇంటింటికీ పంపిణీ, వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు. ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటిలో కలుపుకొని నీళ్ళ విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా.భాస్కర్ నాయక్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ, జిల్లా మాస్ మీడియా అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు

## వైద్య సేవలపై జిల్లా వైద్య అధికారులు సమీక్ష సమావేశం





**గద్వాల జూన్16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కే.సిద్దప్ప,మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఇందిరా అధ్యక్షతన సోమవారం అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సంఖ్య పెంచాలని,అదేవిధంగా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి కేసులను రిఫర్ చేయకుండా అత్యవసరమైతేనే,క్రిటికల్ కేసులను మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలని తెలిపారు.రోగులతో మాట్లాడేటప్పుడు వైద్య సిబ్బంది మంచిగా మాట్లాడాలని తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు ఉన్నాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు త్వరగా చికిత్సలు అందజేయడం వల్ల,మాతృ మరణం మరియు శిశు మరణంలు నివారించవచ్చని వైద్యాధికారులకు సూచించారు.ప్రమాదకర గర్భిణీ స్త్రీలకు సత్వర సేవలందించాలని అదేవిధంగా కాన్పు అయిన 42 రోజుల వరకు బాలింతకు సేవలు తప్పనిసరిగా అందించాలని తెలిపారు.ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి సోమవారము,గురువారము ఇప్పటినుంచి కాన్పైన స్త్రీలకు ట్యూబక్టమీ ఆపరేషన్ లు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తారని,అదేవిధంగా ప్రజలకు పాలియేటివ్ కేర్ మరియు టి డి హబ్ సేవలు మెంటల్ హెల్త్ సేవలు తప్పనిసరిగా అందించాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సత్వర సేవలందించాలని ఈసందర్భంగా వైద్య సిబ్బందిని కి తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ తన్వీర్ రిజ్వాన,డాక్టర్ ప్రసూనారాణి,డాక్టర్ సంధ్య కిరణ్ మై,డాక్టర్ చైతన్య జ్యోతి,డాక్టర్ వంశీ,డాక్టర్ చైతన్య,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది కె.మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు,టీ.వరలక్ష్మి,భారతి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిషేధం అమలుకు పగడ్బందీ చర్యలు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్16:** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధం అమలుకు పగడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు డి.ఎస్.పి నల్లపు లింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో నమోదైన గంజాయి కేసులే తప్ప కొత్త కేసులేమి లేవని ఆయన చెప్పారు. తమ పోలీసు శాఖ తో పాటు రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖ, వైద్య శాఖ అధికారులు నిషేధం అమలుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. తమ శాఖ మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టామని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాల గురించి తమకు సమాచారం ఇస్తే తమ శాఖ తరఫున వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొని ఆరోగ్య పరంగా సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ ఈ సందర్భంగా ఆర్డీవో రామచందర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, కలెక్టరేట్ ఏ వో జయసుధ, సీ సెక్షన్ అధికారులు రాణి దేవి, జి సి డి ఓ నర్మద, డి ఐ ఈ ఓ సుదర్శన్, బిక్షపతి, ఎక్సైజ్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 47 వినతులు







## ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : జూన్ 16 ప్రజా జ్యోతి** సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వవచ్చని దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహారించి వినతులని స్వీకరించి వెంటనేపరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయంతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజలనుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు.ప్రజావాణికి 47 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,వివిధ విభాగాల సూపరిండెంట్లు,అన్ని శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్ : జూన్ 16 ప్రజా జ్యోతి** ప్రజా ప్రభుత్వంలో ఏ పార్టీ లో ఉన్న,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతా యని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం బిజినపల్లి మండలంలోని కారు కొండ,వట్టెం,బిజినపల్లిలో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం



### పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,జూన్16(ప్రజాజ్యోతి):** మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, ప్రజలకు ఎరువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం మరియు అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని,ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యల పై అధికారులు నిర్లిప్తతను విడాలని, మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉంది అని,

అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు మరియు అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్లాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని, మంజీర రోడ్డు నిర్మాణం పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శిచకూడదని, పెండింగ్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని,మంజూరైన అభివృద్ధి పనులకు త్వరలోనే ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు.వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, పనులు పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ ఇంద్రబాయి డిఈ శ్రీదేవి,డిఈ దుర్గాప్రసాద్ ఏఈ ప్రశాంత్, ఏఈ ప్రతాప్, ఏఈ సంతోష్ రెడ్డి, ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ,వార్డులో కల్వర్టు డ్యామేజ్ గూర్చి కలెక్టర్‌కు పిర్యాదు



**గద్వాల జూన్16(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రలోని నల్లకుంట 21 వార్డు పరిధిలో ఉన్న డ్రైనేజీ పై కల్వర్టు పూర్తిగా దెబ్బతిని మూడు నెలలు కావస్తుంది. మూడు నెలల కిందట గద్వాల మున్సిపల్ కమిషనర్ కి వార్డు ప్రజలతో కలిసి వినతి పత్రం ఇచ్చిన కానీ నేటి వరకు కూడా ఆ యొక్క దెబ్బతిన్న కల్వర్టును నిర్మాణము చేపట్టలేదు.కాబట్టి సోమవారం జిల్లా కలెక్టర్ కి వార్డు ప్రజలతో కలిసి వినతి పత్రము సమర్పించామని మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.కలెక్టర్ వెంటనే స్పందించి ప్రజావేదికలో ఉన్న మున్సిపల్ కమిషనర్ కి పిలిచి ఈ యొక్క నిర్మాణం పనులు త్వరలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో నల్లకుంట 21 వార్డు మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్,వార్డు ప్రజలు,పెద్దలు రైల్వేపాషా, మ్యాదరి శేషన్న,మంగళి బుచ్చన్న,మేదరి శ్రీనివాసులు, మోటార్ మెకానిక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం



**మల్దకల్ జూన్ 16(ప్రజాజ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ భాగంగా1031 రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసందానము ప్రారంబోత్సవ కార్యక్రమం జరిగింది. 1031 రైతు వేదికలకు 4:00 గంటలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యచరణం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంగా రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ప్రసంగించారు.మల్దకల్ మండలం లో కొత్తగా కుర్తిరావుల్ చెరువు,బిజ్వారం గ్రామాలలో కొత్తగా వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం.ఏ అక్బర్,మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్,మండల హార్టికల్చర్ ఆఫీసర్ ఏం.రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# గుండుమాల్ మండలం రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం.




**గుండుమాల్ : ప్రతినిధి 16జూన్ 2025 (ప్రజా జ్యోతి )** గుండుమాల్ మండల కేంద్రం లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోస్తవ కార్యక్రమం జరిగింది. 1031 రైతు వేదికలకు 4:00గంటలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రత్యేక్ష ప్రసారంగా రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ప్రసంగించారు.



# నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా ఏడాది కాలం

# పూర్తి చేసుకున్న జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్





**ప్రజల సమస్యలు తీరుస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండటమే ఆమె దినచర్య**

**విధుల పట్ల నిబద్ధత.. చేసే ప్రతి పనిలో పారదర్శకత.. ప్రజలకు అందుబాటులో ఉండటమే ఆమె దినచర్య.. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం చేస్తే అధికారులపై ఉంటుంది కఠిన చర్య..పకడ్బందీగా ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో ఆమెది అందెవేసిన చేయి... పాలనలో తనదో ప్రత్యేక శైలి..**

**తాను ఎక్కడ పనిచేసినా ప్రజల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుని ఉత్తమ సేవలు అందిస్తున్న సిక్త పట్నాయక్ ఐఎఎస్ పై ఈ నెల 16 వ తేదీ నాటికి నారాయణపేట జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సిక్త పట్నాయక్ ఐఎఎస్ పై స్పెషల్ స్టోరీ.**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్16:నారాయణపేట జిల్లాలో పేద ప్రజల విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి, పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే... ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్థవంతమైన పాలనను నారాయణపేట జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. సహజ వనరుల అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు... అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఏడాది పాలన పై స్పెషల్ ఫోకస్.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ... లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్య, వైద్య వ్యవస్థల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ...**

జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ... విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్సు, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర పాఠాలు బోధిస్తూ.. వారిని వివిధ ప్రశ్నలు అడుగుతూ ప్రోత్సహిస్తున్నారు. లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వస్తువుల కల్పనకు నిధులను మంజూరు చేశారు. జిల్లాలో అదనపు తరగతి గదిలో నిర్మాణాలు, కొత్త మండలాలలో జూనియర్ కళాశాల నిర్మాణాలను వేగిరం చేయిస్తున్నారు.

**విద్యార్థుల విద్యా బోధన పై ప్రత్యేక శ్రద్ధ....**

పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించారు.
ప్రత్యేకంగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని కనీస ఉత్తీర్ణత శాతం సాధించేలా ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్నారు. ఏటేటా పది ఫలితాలు మెరుగుపడేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు రచించి విద్యాశాఖను సమాయత్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ...**

జిల్లాలోని 486 ప్రభుత్వ పాఠశాలల్లో ఐసీటీ ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ డిజిటల్ మాధ్యమంలో బోధనను అందిస్తున్నది. ఆయా విద్య సంస్థల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా ఔట్ సోర్సింగ్ కింద టీచర్ల నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహణ అవసరమైన వారికి దంత చికిత్స, కంటి అద్దాలు పంపిణీ చేయించారు.
ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత కేంద్రాలను నిర్వహిస్తున్నారు.



**స్త్రీ, శిశు, వృద్ధుల సంక్షేమానికి పటిష్ట చర్యలు... పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా...**

అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. కుటుంబంలో నిరాదరణకు గురైన వృద్ధులకు, తల్లితండ్రులు లేని అనాథలకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అనాథ మరియు వృద్ధాశ్రమంలో ఆశ్రయాన్ని కల్పిస్తున్నారు.అనాథ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. క్రమం తప్పకుండా అనాథ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి చిన్నారులతో ముచ్చటించి, మీ అందరికీ మేము ఉన్నామనే భరోసా కల్పిస్తున్నారు.

కొండాపూర్ ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రెడెడ్ పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీల దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై పీఎం శ్రీ కింద మన కొండపూర్ ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రెడెడ్ పాఠశాల ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అభినందించి, రూ. లక్షల విలువ గల ల్యాబ్ ట్యాప్ లను అందజేశారు.

**ప్రభుత్వ వైద్య సేవలపై ఫోన్ లో ఆరా...**

జిల్లా కేంద్ర దవాఖాన, మక్తల్ ఏరియా దవాఖాన, అన్ని మండలాల్లోని పీహెచ్సీలు, సీహెచ్సీలు క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణ, లోపల పారిశుధ్య చర్యలు, మందులు, వ్యాక్సిన్ల నిల్వలు, ఓపీ, ఇన్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు తెలుసుకొని వారితో కలెక్టర్ సెల్ ఫోన్లో మాట్లాడి, వైద్యం అందిస్తున్న తీరు, మందుల పంపిణీపై ఆరా తీస్తున్నారు. ఆయా దవాఖానల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా కాంట్రాక్టు కింద డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి అర్హులను ఎంపిక చేశారు.

**ప్రత్యేక చొరవతో...ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పన...**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు ఆయా ఎమర్జెన్సీ, ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేసి, నూతన బోర్ వెల్ వేయించడం జరిగింది. పేదల వైద్యానికి భరోసా... వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ.... ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా కలెక్టర్ వైద్యాధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వృత్తిపరంగా సంతృప్తి ఉంటుందని వైద్యులకు సూచిస్తుంటారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని కాకుండా నేను వస్తా బిడ్డో సర్కారు దవాఖానకు అనే స్థాయికి తీసుకు రావాలనే సంకల్పంతో వైద్యులు ఉచిత సేవలు అందించినప్పుడే వైద్య పరంగా మనం ముందుండే ఆస్కారం ఉంటుందని ఆమె ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసిన సమయాల్లో పదేపదే చెబుతుంటారు. మీరు రోగులకు సేవలు అందించండి.. అవసరమైన వసతి సౌకర్యాలు నేను కల్పిస్తాను అంటూ వైద్యులకు భరోసానిస్తూ.. పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని హామీ ఇస్తూ.. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు.. ఎంతో ఖరీదైన శస్త్ర చికిత్సలు.. మన ప్రభుత్వ ఆసుపత్రులలోనే చేస్తారని ప్రజలకు వివరిస్తూ పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని మరింత చేరువ చేస్తున్నారు కలెక్టర్ సిక్తా పట్నాయక్.పేదలకు ఆర్థిక సహాయం, మనోధైర్యం కల్పిస్తూ... ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో అండగా నిలుస్తూ...నారాయణపేట జిల్లాకు చెందిన నిరుపేద మహిళా కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తూ..అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు ఆర్థిక చేయూత నిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను, మతిస్థిమితం కోల్పోయిన అభాగ్యులను మానవత్వంతో వారికి అవసరమైన సహాయం అందిస్తూ ఆపదలో ఉన్న వారికి మనోధైర్యం ఇస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. .

**విధుల్లో నిర్లక్ష్యం... అవినీతి అధికారులపై కఠిన చర్యలు..**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన, అవినీతి అధికారులపై ఓ వైపు కఠిన చర్యలు తీసుకుంటూనే పరిపాలనాపరమైన సంస్కరణలు తీసుకువస్తూ ప్రభుత్వ సేవలను క్రమశిక్షణతో సకాలంలో ప్రజలకు అందిస్తున్నారు. వివిధ దినపత్రికల్లో రోజు ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారుల నుంచి రిజైన్డర్స్ క్రమం తప్పకుండా తెప్పించి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. సమయ పాలన పాటించని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి విధుల పట్ల చిత్తశుద్ధితో ఉండాలని ఆదేశిస్తున్నారు.



**ప్రభుత్వ భూములకు రక్షణ...సహజ వనరుల సంరక్షణ...**

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వందలాది ఎకరాలను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ భూములకు రక్షణగా నిలిచారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ లే ఔట్లకు అడ్డుకట్ట వేశారు. జిల్లాలోని మున్సిపాలిటీ లలో వివిధ వాణిజ్య సముదాయాలకు కాలం చెల్లిన ట్రేడ్ లైసెన్సులు జరిమానాలు విధించి తిరిగి జారీ చేయిస్తున్నారు. రాష్ట్రంలోనే తొలి మహిళా పెట్రోల్ పంపు...సీఎం చేతుల మీదుగానే ప్రారంభం రాష్ట్రంలోనే తొలి మహిళ పెట్రోల్ బంకును ఏర్పాటు చేయించి, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేసి, అప్పటిదాకా ఏదో చిట్టచివరగా ఏర్పడిన జిల్లా నారాయణపేట పేరును 32 జిల్లాలతో దీటుగా నిలిపారని చెప్పడం అతిశయోక్తి కాదు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ పంపును ఏర్పాటు చేయించి మహిళలే పంపు ను నిర్వహించే బాధ్యతలు అప్పగించి 16 మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విజయవంతంగా కొనసాగేలా పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి నెలా పెట్రోల్ పంపు నుంచి రూ.3 నుంచి 4 కోట్ల ఆదాయం సమకూరుతుంది. అర్హులైన దివ్యాంగులకు ఎప్పటి కప్పుడు ఉపకరణాలు తక్షణమే పంపిణీ చేయిస్తున్నారు.

**మంత్రుల నుంచి ప్రశంసలు అందుకుంటూ...**

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి దామోదర్ రాజానర్సింహ, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శాసనసభ్యులు పర్ణికా రెడ్డి గార్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి ప్రశంసలు అందుకుంటూ నారాయణపేట జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిసున్నారు.

# బస్సు పాస్ పెంపు పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే



### బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి లో ఏఐఎస్ఎఫ్ నిరసన తెలిపారు

**కల్వకుర్తి జూన్ 16 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ మార్గం జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్నటువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20% పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారు

ప్రస్తుతం పెరిగిన ఖర్చులు కారణంగా విద్యార్థులు బస్సు పాసు ధరలు పెంచినట్లు అధికారులు వెల్లడించడం తగదన్నారు. పెంచిన ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ,బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు. విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించి విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాగర్ కర్నూల్ జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నా మన్నారు. బస్ పాస్ పెంపు తో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కానున్నదని రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 11 లక్షల వరకు బస్సు పాసులు ఉన్నాయని విద్యార్థుల పైన అధిక భారం మోపకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ చిరంజీవి, ఏఐవైఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ ప్రసాద్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతు క్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 16:** రైతు క్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ధర్మాపూర్ గ్రామ రైతు వేదిక దగ్గర రైతులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని ఆయన తెలిపారు.రైతులు సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులకు కడుపు మంటగా ఉందని ఆయన విమర్శించారు. వరి వేస్తే నాడు ఉరి అన్నారని. కానీ ప్రజా ప్రభుత్వం లో వరి వేస్తే పండుగ అయిందని. సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం రైతును రాజును చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. అనంతరం ధర్మాపూర్ గ్రామానికి చెందిన బుచ్చమ్మ. కృష్ణయ్య.గోవర్ధన్ జీ రైతు



కుటుంబం సభ్యులకు రైతు భీమా చెక్కులను జిల్లా కలెక్టర్ తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. సుధాకర్ రెడ్డి.రాజు గౌడ్. ఎన్ బాలయ్య.శ్రీనివాస్ యాదవ్.శ్రీనివాస్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి.ఖాజా.ఎంపిడిఓ కరుణశ్రీ . వ్యవసాయ అధికారులు నాయకులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

### ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్ రావు



**హుస్నాబాద్, జూన్ 16 (ప్రజా జ్యోతి):** దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీని సోమవారం ఆలయ మండపంలో లెక్కించారు. హుండీలు లెక్కించగా జాతర సందర్భంగా 9,93,957 రూపాయలు వచ్చినవని గత సంవత్సరం కంటే 14000 రూపాయలు ఎక్కువగా వచ్చిందని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. జాతర సందర్భంగా వచ్చిన మిశ్రమ వెండి బంగారం తిరిగి హుండీలో వేయనైనది. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ కే శ్రీధర్ రెడ్డి, గోమాత సేవా పరిషత్ సభ్యులు, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పూదరి శ్రీనివాస్ గౌడ్, పెరమండ్ల నర్సాగౌడ్ , గడిపే రమ, గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకరణాలకు దరఖాస్తులకు చివరి రెండు రోజులు

**గద్వాల జూన్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** దివ్యాంగుల కొరకు మంజూరైన ఉపకరణాలు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు-39,బ్యాటరీ వీల్ చైర్స్-12,మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్-15,బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్స్-1,హైబ్రిడ్ వీల్ చైర్-4,ల్యాప్ టాప్స్ -13,( ల్యాప్టాప్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ట్యాబ్స్)5జీ స్మార్ట్ ఫోన్స్,ట్రైసైకిళ్లు-5,వీల్ చైర్స్ -5,క్రచెస్-19,హియరింగ్ ఎయిడ్స్-2,వాకింగ్ స్టిక్స్-19,స్మార్ట్ కేన్స్ -10,యం.సి.ఆర్. చప్పల్స్-10,అర్హత ప్రకారం ఉపకరణాల మంజూరికై నిరుద్యోగులు రూపాయలు 100/- స్టాంప్ పేపర్ పై నోటరీ ద్వారా సెల్ఫ్ అఫిడవిటి,విద్యార్థులు బోనఫైడ్ ధ్రువ పత్రాలు, ఇతర ధ్రువపత్రాలతో పాటు వెబ్ సైట్ నందు ఈనెల18 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం ఉన్నదని అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలియపరిచినారు.ఆన్ లైన్ దరఖాస్తు తో పాటు అన్నీ ధ్రువ పత్రాలు జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న ఐ డి ఓ సి కలెక్టరేట్ లోని రూమ్ నంబర్.జి-33లో సమర్పించగలరు.

# ఆకస్మికంగా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ



**సిర్గాపూర్ జూన్ 16(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ పోలీస్ స్టేషన్ ను సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ తొలిసారిగా సందర్శించారు. అనంతరం స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి, ట్రేనింగ్ ఎస్సై మహేష్, సిబ్బందితో స్థానిక పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి, క్రైమ్ పెండింగ్ కేసులు పరిష్కరించాలని సూచించారు. ఈయన వెంట ఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు

**స్పందించిన కలెక్టర్... ఇసుక రవాణాను ఆపాలని ఆర్డీవోకు ఆదేశం...**

**ఇసుకను ఆపాలని తహసిల్దార్ ను ఆదేశించిన ఆర్డిఓ...**

**ఆగిన ఇసుక అక్రమ రవాణా...**



**అడ్డాకుల. జూన్ 16 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను ఆపాలని పెద్ద మునగాల చేడు, కన్మనూరు, ఇస్రం పల్లి, రేకులం పల్లి గ్రామాలకు చెందిన రైతులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర భోయికి వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన కలెక్టర్ విజయేంద్ర బోయి వెంటనే ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆర్డివోను ఆదేశించారు. కన్మనూరు వాగులో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను వెంటనే ఆపాలని అడ్డాకుల తహసిల్దార్ శేఖర్ ను ఆర్డిఓ ఆదేశించారు. దీంతో ఇసుక రవాణా నిలిచిపోయింది. గత నెల 15 రోజుల నుండి జాతీయ రహదారి పై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జిల కోసం అడ్డాకుల మండలంలోని కన్మనూరు వాగు నుండి ఇసుక రవాణాకు అనుమతులు లభించాయి. ప్రభుత్వం నుండి లభించిన అనుమతుల కంటే ఎక్కువగా 100 రెట్లు ఇసుకను అక్రమంగా బెంజ్ టిప్పర్ల తో తరలించారు. ఇసుక రవాణా వాగులో ఒక మీటరు లోతు వరకు మాత్రమే అనుమతులు ఉండగా ఆరు నుంచి ఏడు మీటర్ల వరకు వాగులో మొరం తేలే వరకు ఇసుకను తవ్వి అక్రమంగా తరలించారు. నెంబరు గల ఒక వెబ్ బిల్లుతో మూడు నాలుగు టిప్పర్లతో ఇసుకను జాతీయ రహదారి పనుల కోసం కాకుండా మహబూబ్నగర్, భూత్పూర్ జడ్చర్ల వంటి ప్రదేశాలకు తరలించి కాంట్రాక్టర్ సొమ్ము చేసుకున్నారు. కన్మనూరు వాగులో ఇసుక అయిపోవడంతో కౌకుంట్ల మండలంలోని ఇస్రంపల్లి, అడ్డాకుల మండలంలోని పెద్ద మునగాల చేడు గ్రామాల శివారులోని ఇసుకను సైతం అక్రమంగా తరలించారు. దీంతో ఇస్రంపల్లి, పెద్ద మునగాల చేడ్ గ్రామాలలోని రైతులు ఇసుక అక్రమ త్రవ్వకాలు నిలిపివేయాలని అధికారులకు విన్నవించినా ఎలాంటి ఫలితం దక్కలేదు. అలాగే పెద్ద మునగాల చెడ్ శివారులో నిర్మించిన చెక్ డ్యాం ఆనకట్ట (బ్యాంకింగ్) పై రోడ్డు వేస్తూ పెద్ద మునగాల చెడ్ శివారులోని వాగులో ఇసుకను తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు అడ్డుకున్నారు. అయినా ఎలాంటి ఫలితం దక్కలేదు. చెక్ డ్యాం ఆనకట్ట పై టిప్పర్లు ఇసుకతో ప్రయాణిస్తే చెక్ డ్యాం ఆనకట్ట ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందారు. దీంతో సోమవారం చుట్టుపక్కల గ్రామాల రైతులు ఇసుక అక్రమ రవాణాను ఆపాలని కలెక్టర్ కు విన్నవించడంతో ఇసుక రవాణా నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**శ్వేతా రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 450 మంది వైద్య పరీక్షలు**



**జడ్చర్ల : జూన్ 16 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మండలం కొడుగల్ గ్రామంలో సోమవారం మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మా రెడ్డి సతీమణి కీ.శే.శ్వేత రెడ్డి జ్ఞాపకార్థం ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్య బృందం, డాక్టర్ భరత్ నందన్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హెల్త్ క్యాంప్ లో వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి దాదాపు 450 మంది పరీక్షలు చేయించుకున్నారని అందులో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు.ఇందులో దాదాపు16 మందికి కంటికి సంబంధించి సర్జరీ చేయాల్సి ఉందని గుర్తించామని వారికి త్వరలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని క్యాంపు నిర్వహించారు .హెల్త్ క్యాంప్ విజయవంతం కావడానికి సహకరించిన డాక్టర్ లు,వైద్య సిబ్బంది,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు



**మల్దకల్ జూన్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తంగా 45 అప్లికేషన్లు వచ్చాయని ఇన్చార్జ్ ఎంఆర్ఓ ఝాన్సీ రాణి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు భూ సమస్యల నుండి శాశ్వత పరిష్కారం కొరకు ఈ చట్టాన్ని తెచ్చిందని ఆమె తెలిపారు. ఈనెల మూడవ తేదీ నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు నేటితో ముగిశాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి విమోచన్,ఆర్ ఐ లు మధు, మహేంద్ర,సీనియర్ అసిస్టెంట్ కరీం,జూనియర్ అసిస్టెంట్లు పరుష,,శీను,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**హైదరాబాద్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్.16 ( ప్రజా జ్యోతి):** హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరిచందన ను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు

## మహాత్ములు లోక కల్యాణం కోసమే పుడతారు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 16:** మహాత్ములు లోక కల్యాణం కోసమే పుడతారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమానోత్సవము శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతోత్సవ కార్యక్రమం బూత్పూర్ రోడ్ లోని సోమవారం నాడు వాసవి కళ్యాణ మండపం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కాశీ, ఉజ్జయిని ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని ప్రజలు పీఠాధిపతులను దర్శించుకొని వారు ఇచ్చే సందేశాలను.వారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రొఫెసర్ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి రచించిన శ్రీశైలం యొక్క చారిత్రక విశ్లేషణ అనే పుస్తకాన్నిఆయన పీఠాధిపతులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పీఠాధిపతులచేత ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. జె పి ఎన్ సి చైర్మన్ కె యస్ రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కేంద్రంలో కంపు కొడుతున్న బస్టాండ్ కూడలి

**ముక్కు మూసుకుని నడుస్తున్న ప్రజలు**

**పట్టించుకోని అధికారులు,పాలకులు**

**డ్రైనేజిని పరిశీలించిన డి.ఎమ్ యాదయ్య**





**నాగర్ కర్నూల్: జూన్ 16ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ బస్సులు బయటకు వెళ్లే దారిలో ప్రధాన రోడ్డుపై ఉన్న కాలువ వారం రోజులుగా కంపు కొడుతున్నా పట్టించుకోని అధికారులు.పాదచారులు మరియు బస్టాండ్ కు వచ్చే పాదచరులు,వాహనదారులు ఆర్టీసీ బస్టాండు బాత్రూంలో నుండి మురుగునీరు వచ్చి రోడ్డు పై నిలవడంతో పాదాచారులు ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిపో మేనేజర్ యాదయ్య స్పందించి సిబ్బందితో కలిసి బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,పాలకులు స్పందించి మురుగునీరు రాకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

**వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ పాల్గొన్నారు**



మోమిన్పేట్ జూన్ 16 (ప్రజా జ్యోతి ) రైతులకు అవగాహన కల్పించడం అందుకు రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ముఖాముఖి వినిపించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు సోమవారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి కేసారం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ఘనంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించుట కోసం రైతు నేస్తం నిర్వహించారు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ముఖాముఖి మాట్లాడడం ఆయన చెప్పిన మాటలు విని ఆనందించారు రైతు భరోసా గృహలక్ష్మి భూభారతి సమస్యలపై ధారాళంగా మాట్లాడారుమండల కేంద్రం లో ని రైతు వేదిక. కేసరం రైతు వేదిక. మేకవనం పల్లి రైతు వేదికలలో ఈరోజు ముఖ్యమంత్రి సాయంత్రం నాలుగు గంటల సమయంలో రైతుల కోసం రైతు నేస్తం 1031రైతు వేదికలను అనుసంధానం చేసి రైతులతో వీడియో కాన్ఫరెన్సు లో మాట్లాడినారు. సోమవారం నాడు మండలంలో మూడు రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆ సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా రైతు ఎదుర్కొంటున్న సమస్యలు విత్తనాల కొరత, ఎరువుల కొరత, ధాన్యం కొనుగోలు చేయడం లోఎదుర్కొంటున్న సమస్యలను, సన్నాలకు బోనస్ వస్తుందా లేదా, రైతు బంధు. బీమా. వంటి కార్యక్ర మాలు ఎలా కొనసాగు తున్నాయని, మండలంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఎలా పనిచేస్తున్నాయి, మహిళ సమాఖ్యలు ఎలా ఉన్నాయి అని రైతులతో ముఖాముఖిలో పాల్గొని మాట్లాడి నారు అనంతరం రైతు వేదికనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మహేందర్రెడ్డి తహసిల్దార్ శ్రీ %ా%. రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్, ఏ ఈ ఓ శంకరయ్య. కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు మన్య శంకర్ యాదవ్. వ్యవసాయ విస్తరణ అధికారిని ఎస్.చంద్రిక, పెంటయ్య. శ్రీనివాస్. శశాంక్. గ్రామ సెక్రెటరీ సుగుణ మేకవనంపల్లి సొసైటీ డైరెక్టర్లు , రైతులు సురేందర్. తదితరులు పాల్గొన్నారు

## రైతుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**








నాగర్ కర్నూల్ :జూన్ 16 ప్రజా జ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడారు.కాన్ఫరెన్స్ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామరైతు వేదికలో రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన "రైతు మనోభావాల అధ్యయనం"లో భాగంగా జిల్లాలోని సమస్యలపై చర్చించారు.

రైతుల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మద్దతు ధరల మీద స్పష్టమైన విధానం, తగినవేళ పంట సలహాలు,ఉచిత విత్తనాల పంపిణీ లాంటి చర్యలు తీసుకుంటున్నామని

వేదికల ద్వారా రైతుల నుండి నేరుగా స్పందన తీసుకోవడం వల్ల మేము పక్కా కార్యాచరణ రూపొందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,తహసీల్దార్లు,రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యం

**డిపిఎం విద్యాసాగర్.**



రాయపోల్ జూన్ 16 ప్రజా జ్యోతి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని డిపిఎం విద్యాసాగర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం ఐకెపి కార్యాలయంలో మహిళా సంఘాల పతాధికారులకు శిక్షణ శిబిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారులకు బైలా ప్రకారము ఎన్నుకోబడిన గ్రామ సంఘం పతాధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో సంఘాల పర్యవేక్షణ, బుక్స్ వెరిఫికేషన్, చిన్న సంఘాల పనితీరు, గ్రామ సంఘాల పనితీరు, పర్యవేక్షణ మరియు ప్రతి ప్రతి మహిళా సభ్యురాలను కోటీశ్వరులుగా చేసే దిశలో అందరూ సంఘంలో తమ యొక్క ఆదాయ, వేయాలను పెంచుకోవాలని అలాగే ఎలాంటి అక్రమాలు జరగకుండా గ్రామ సంఘం అధ్యక్షురాలు చర్య తీసుకోవాలన్నారు. మహిళ శక్తి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, మహిళ సమాఖ్యలకు, మహిళలకు చేసే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా శిక్షణలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సీనియర్ సిఆర్పిలు జయలక్ష్మి, ఎలిజాబెత్, ఏపీఎం కిషన్, ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి, సీసీలు కిష్టయ్య, రవీందర్, రాజేశ్వరరావు, ప్రవీణ్, కంప్యూటర్ ఆపరేటర్ రేఖ, వివో ఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నాగర్ కర్నూల్ జూన్ 16 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) జడ్పిటిసి ఎంపిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తిమ్మాజీపేట మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక వివేక్ రెడ్డి, చిలుక ఎల్లారెడ్డి, చిలుకా భాస్కర్ రెడ్డి, చంద్రమౌళి గౌడ్ అధ్యక్షతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా చిలుక అంజన్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా పోతురాపల్లి తిరుపతయ్య కోశాధికారిగా అప్పల మల్లేష్, కేశంపేట శ్రీను గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ క నాయకుడు చిలుక వివేక్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో పార్టీ బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి విస్తృతం ప్రచారం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని కమిటీలో అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎంపీ మల్లు రవి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్లి వెంకటయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా జల్లి శ్రీకాంత్ మొగిలి చందు కోశాధికారిగా కేశంపేట శేఖర్ అప్పాజీపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.

## ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**తరగతిలో చేరిన విద్యార్థిని అభినందిస్తున్న హెచ్.ఎం, ఉపాధ్యాయులు**




కల్వకుర్తి, జూన్ 16( ప్రజా జ్యోతి): కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అవ్వారీ శ్రీనివాసులు తన కుమారుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల లో ఏడవ తరగతిలో చేర్పించడం జరిగింది. నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదని ప్రభుత్వం అన్ని విధాల పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కల్పించడానికి తన యొక్క కుమారుని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఉపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకట రమణ మాట్లాడుతూ తన కుమారుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీనివాసులు, సి నారాయణ, యాదయ్య, గోపాల్, పాండు, శ్యామలాదేవి పాల్గొన్నారు.

# నడిగడ్డ యువత జిల్లా నూతన అధ్యక్షునికి ఘన సన్మానం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 16:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో వసంత నగర్ యూత్ ఆధ్వర్యంలో జై నడిగడ్డ యువతగా రాజు నూతన అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది,ఎర్రవల్లి వసంతనగర్ యూత్ సభ్యుడు రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజకీయాల కతీతంగా విద్య, వైద్యం,ఆరోగ్యం సమాజం పైన యువత ప్రభావం నడిగడ్డ మార్పు కొరకై స్థాపించిన స్వచ్ఛంద సంస్థ అందులో మనమందరం పనిచేయడం మనకెంతో గర్వకారణం ప్రతి సంవత్సరం ఏటా నిర్వహించే ఉత్తమ విద్యార్థుల పురస్కార అవార్డులు ఈ సంవత్సరం కూడా జిల్లా లెవల్లో నిర్వహించడానికి సన్నాహాలు జరుపుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు,అదే విధంగా ప్రతి యువకుడు విద్యార్థి సమాజం పట్ల అవగాహన పెంచుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జై నడిగడ్డ యూత్ సంఘం వారు పాల్గొనడం జరిగింది.

# లైంగిక దాడి కేసులో మాజీ సర్పంచ్ కు ఒక సంవత్సరం జైలు శిక్ష 5000 జరిమానా

**జడ్చర్ల జూన్ 16 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలోని లైంగిక దాడి కేసులో మాజీ సర్పంచ్ కు ఒక సంవత్సరం జైలు శిక్ష 5000 వేల రూపాయల జరిమానా విధించింది జడ్చర్ల ప్రిన్సిపాల్ కోర్టు. మిడ్జిల్ మండలంలోని రాణి పేట గ్రామ సర్పంచ్ కర్నెకోట నిరంజన్ 2020 లో గ్రామంలోని ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడికి పాల్పడ్డారు ఈ ఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు 2020లో అప్పటి ఎస్సై సురేష్ బాబు లైంగిక దాడి కేసు నమోదు చేపట్టారు కాగా అప్పటినుండి ఈ ఘటనపై సుదీర్ఘంగా విచారణ చేపట్టిన జడ్చర్ల ప్రిన్సిపాల్ కోర్టు రక్షాధారాల ప్రకారం ఆరోపణ నిర్ధారణ కావడంతో కర్నెకోట నిరంజన్ కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ సోమవారం జడ్చర్ల ప్రిన్సిపాల్ కోర్టు మెజిస్ట్రేట్ నిహారిక తుది తీర్పును వెల్లడించినట్లు మిడ్జిల్ ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. నిందితుడికి శిక్ష పడేందుకు తన విధులను కొనసాగించిన కోర్టు కానిస్టేబుల్ రమేష్ ను ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ సిబ్బందిని కోర్టు అభినందించింది కాగా నినుతుడు నిరంజన్ తాను సర్పంచ్ గా ఉంటూనే ఓ మహిళా లైంగిక దాడికి అల్పడ్డ ఘటనలో ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష పడడంతో ఆ గ్రామంతో పాటు మండలంలో హాట్ టాపిక్ గా మారింది.

# అట్టహాసంగా ఆర్ బి హెచ్ నిర్వహణ



**బంజారాహిల్స్,జూన్16(ప్రజా జ్యోతి) :** రెడ్డి బిజినెస్ హబ్ బిజినెస్ కాన్క్లేవ్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీకి చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు పాల్గొన్నారు. ఆర్క్ గ్రూప్ సీఎండీ, క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ గుమ్మి రామ్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా బిజినెస్ కోచింగ్ సెషన్లు నిర్వహించారు. వ్యాపారులు, పెట్టుబడిదారులు, నిపుణులతో జరిగిన చర్చల్లో బ్రాండింగ్, ఫైనాన్షియల్ స్ట్రాటజీస్‌పై దిశానిర్దేశం చేశారు. అలాగే మహిళా సాధికారత, ఆత్మనిర్భర వ్యాపారంపై ప్రత్యేక సెషన్ నిర్వహించారు. విజయవంతమైన మహిళా నాయకుల అనుభవాలను ఈ కార్యక్రమంలో అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వివిధ రంగాల్లో నైపుణ్యం పొందిన వారితో భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా బిజినెస్ సెషన్లు జరిగాయి. సక్సెస్ కావాలంటే మనం ఏదైతే చెప్పామో అదే చేయాలి.. కొంత సమయం తీసుకున్నా సక్సెస్ వచ్చి తీరుతుంది. డబ్బుకోసం వ్యాపారం కాదు.. వ్యాపారం చేస్తూ డబ్బు సంపాదించాలని నేను చెబుతాను. బిజినెస్‌లో బ్రాండ్ బిల్డింగ్ అనే చాలా ముఖ్యం. షార్ట్ టర్మ్ కోసం కాకుండా.. లాంగ్ టర్మ్‌ల ఉండే సక్సెస్ చూసుకోవాలని అందర్నీ మోటివేట్ చేశామని అన్నారు. మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ.."ఈ సమ్మిట్ లక్ష్యం రెడ్డి సామాజిక వర్గం వ్యాపారం మరియు ఇతర రంగాల్లో ఎలా అభివృద్ధి చెందగలదో చర్చించడానికి. అమెరికాలో 50% బిలియనీర్లు ఒకే సామాజిక వర్గానికి చెందుతూ ఉండగా, భారతదేశంలో టాప్ వ్యాపారాలలో 80% మేర మార్వాడీలు, గుజరాతీలు నడిపిస్తున్నారు. ఈ వర్గాలు గతంలో మనలాగే వ్యవసాయాధారిత కుటుంబాలే. కానీ కాలానికి అనుగుణంగా వారు తమ దృష్టిని విద్య, ఆర్థిక సాక్షరత, నైపుణ్య అభివృద్ధి, మరియు జాతీయ–అంతర్జాతీయ ఆలోచనలవైపు మళ్లించారు. భాషా అడ్డంకులు, సామాజిక సంక్షోభాలను అధిగమించి, వీరు బలమైన నెట్‌వర్క్‌లు ఏర్పాటు చేసుకొని, తరతరాల జ్ఞానంను పంచుకుంటూ, వ్యాపారం, విజ్ఞానం, సాంకేతికత వంటి రంగాల్లో గొప్ప విజయాలను సాధించారు. మన రెడ్డి వర్గం కూడా అంతే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మనం ఐక్యత, దూరదృష్టి, మరియు ఉద్యమశీలతతో ముందుకెళ్తే, మనం కూడా ఒక శక్తివంతమైన వారసత్వాన్ని నిర్మించగలము. కేవలం వ్యాపారంలోనే కాదు, అన్ని రంగాల్లోనూ. ఈ సమ్మిట్ మన భవిష్యత్తు వైపు మొదటి అడుగు" అని అన్నారు. రెడ్డి బిజినెస్ హబ్ నిర్వహకులు భరత్ రెడ్డి మాట్లాడుతూ మేము ఆరుగురం రెడ్డి బిజినెస్ హబ్ ఫౌండర్స్ కె.వెంకట్ రెడ్డి, భరత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మరియు డా. స్వాతి రెడ్డి కలిసి ప్రారంభించం బిజినెస్ అవకాశాల కోసం ఎదురుచూసే వారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడేలా ఉంటుంది. ఎడ్యుకేషన్ పరంగా, నాలెడ్జ్ పరంగా, ఫైనాన్షియల్ పరంగా మా కమ్యూనిటీకి అన్ని విధాలుగా సపోర్ట్‌గా నిలవాలని ఈ కార్యక్రమం నిర్వహించాం. బిజినెస్ ఫ్రాంచైజీల ద్వారా పలువురికి వ్యాపార అవకాశాలను అందించేలా దీన్ని డిజైన్ చేశాం. వారికి అన్ని రకాలుగా సపోర్ట్‌గా నిలుస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని కోరుతున్నామన్నారు.

# విద్యా రంగంలో 46 జీవోను అమలు చేయాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్

**కోడంగల్ జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్:** విద్యారంగంలో 46 జీవోను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ అన్నారు,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల్లో 46 జీవోను అమలు చేయాలని ఎంఈఓ రాంరెడ్డికి మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో 46 జీవోను అనుసరించి ఆర్థికంగా వెనుకబడ్డ పేద, బలహీన వర్గాలకు 25 శాతం ఉచితంగా సీట్లు కేటాయించి విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలన్నారు, విద్యా హక్కు చట్టం2009, జీవో నెంబర్ 46 ను అనుసరించి అమలు చేయాలని,ప్రతి ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడ్డ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు కేటాయించాలన్నారు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును



వెంటనే అమలు చేయాలని ఈ విద్యా సంవత్సరంలో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ, పాఠ్యపుస్తకాలు,అడ్మిషన్ ఫీజులు అంటూ వ్యాపారం చేస్తున్న పాఠశాలలను వెంటనే తనిఖీ చేసి ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు, విచ్చలవిడిగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు, దేశం అభివృద్ధి చెందాలంటే పూర్తిగా విద్య,వైద్యాన్ని ప్రైవేటు సంస్థలను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి పాఠ్య,సహ పాఠ్య కార్యక్రమాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించాలన్నారు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువు కొందాం అనే మాట కాకుండా చదువుకుందాం అనే నినాదాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, లేనియెడల కలిసొచ్చే విద్యార్థి, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో లా విద్యార్థి ఓంకార్. డిగ్రీ కళాశాల విద్యార్థులు సికిందర్.భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటాలి

**చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కట్టుబడి ఉండాలి**

**బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్**





చేవెళ్ల జూన్ 16(ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్ల మునిసిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్ వార్డులో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ పాల్గొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి మల్కాపూర్ శివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లి పేరు మీద మొక్కలు నాటాలని సంకల్పంతో మొక్కలు నాటె కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మన తల్లి మనల్ని పుట్టినప్పటినుంచి ఏ విధంగా పెంచిందో అదే విధంగా ప్రతి ఒక్కరు తమ జీవితంలో తన తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని కాపాడిన వాళ్ళం అవుతామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే భావితరాలకు మనుగడ ఉంటుందని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ లో ప్రతి బూత్ లో ఈనెల 23 వ తేదీన 50 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, కృష్ణ గౌడ్, డాక్టర్ వైభవ్ రెడ్డి, శ్రీనివాస్, శర్వలింగం, భుజంగ రెడ్డి, పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, విట్టలయ్య, వెంకటేష్, కృష్ణమోహన్, బండారి శేఖర్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, జయసింహారెడ్డి, అశోక్, ప్రకాష్, బాల్ రెడ్డి, శ్రీను, కక్లెంల మహేందర్, పిసరి శ్రీకాంత్ రెడ్డి, సంజీవరెడ్డి, శివ, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, మల్లేష్ గౌడ్ సిహెచ్ శ్రీకాంత్, శంకర చారి, నాగభూషణం, రాములు, పాగా వెంకటేష్ శ్రీకాంత్, హర్షిత్ తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి గ్రామానికి మంచి పేరు తేవాలి

**మదనపల్లి మాజీ వార్డు సభ్యులు కృష్ణమోని ఆంజనేయులు**

**మాజీ వార్డు సభ్యులు కృష్ణమోని ఆంజనేయులు తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి అందజేత**





రాజేంద్రనగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి) విద్యార్థులు బాగా చదివి గ్రామానికి మంచి పేరు తేవాలని మదనపల్లి మాజీ వార్డు సభ్యులు కృష్ణమోని ఆంజనేయులు పేర్కొన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు కృష్ణమోని ఆంజనేయులు తన సొంత నిధులతో మదనపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నైపుణ్యం పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలల కరుణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడమే మేలు అన్నారు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని విద్యార్థులకు మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, శ్రీకాంత్, గ్రామస్తులు రవి, శ్రీనివాస్, గోపాల్, రాజు, కేషు సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి, జూన్ 16 (ప్రజా జ్యోతి) :కూకట్ పల్లి నియోజకవర్గం ఐడియల్ రంగాధాముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హోమం కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి, పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం అతి పురాతనమైన ఆలయం, పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఆలయాలు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్నిపెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు జోజమ్మ, భారతమ్మ, సుంకన్న, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడిగా కొనగంటి పల్లి. శీనయ్య



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 16: మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడిగా కొనగంటి పల్లి శ్రీనయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని బీరప్ప ఆలయంలో గొర్రె కాపరుల సంఘానికి ఎన్నికల అధికారులు లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా కురువ బీరయ్య. కార్యదర్శిగా బేడీ గోపాల్. డైరెక్టర్లుగా కావటి రాజు.కురువ చిన్న అంజమ్మ, పసుపుల దేవమ్మ, కొనగంటి పల్లి కృష్ణయ్య ఎన్నికైనట్లు అధికారులు పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తామని అధ్యక్ష. కార్యదర్శులు శీనయ్య. గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ కు గ్లోబల్ ఐకాన్ అవార్డు



రాయపోల్ జూన్ 16 ప్రజా జ్యోతి :మిట్టపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ గురుకుల కళాశాల ఇంగ్లిష్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొర్వి వినయకళ గ్లోబల్ ఐకాన్ ఎక్సలెంట్ అవార్డు – 2025 అందుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమం లో మాజీ కేంద్రమంత్రి డాక్టర్ వేణు గోపాల చారి, సీనియర్ జర్నలిస్ట్ శంకర్ నారాయణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ లో అధ్యాపకురాలిగా పని చేస్తున్న వినయ కళ గతంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల స్పెషల్ ఆఫీసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ అలుమిని రిలేషన్స్ గా పని చేశారు. దానితో పాటు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం, బోధనలో నూతన పంథా అవలంబించడం ద్వారా అనేక మంది విద్యార్థినిలను తీర్చిదిద్ది ఉన్నత స్థానాలకు చేర్చారు. ఆమె చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డు అందుకున్నారు. వినాయకళ ఈ అవార్డు అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ వనజ, అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన తీన్మార్ మల్లన్న టీం సభ్యులు



ముని పల్లి 16జూన్(ప్రజా జ్యోతి): సంగారెడ్డి జిల్లా కు ఇటీవల కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,ఎస్పీ పరితోష్ పంకజ్ లను మర్యాద పూర్వకంగా కలువటం జరిగిందని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు రాజ్యాంగ బద్ధమైన న్యాయ పరమైన సేవల ను అందించి అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తారని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు రాకేశ్, క్యూ న్యూస్ రిపోర్టర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేద జనని వైదిక ఆధ్యాత్మిక సేవా సంస్థ ద్వారా నోటు పుస్తకంలో క్రీడా సామాగ్రి ఎంపీ యుపిఎస్ పాఠశాలకు అందజేత.



**కల్హేర్ 16. జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని రుద్రారం లోని మండలంలోని ఎంపీ యు ఎస్ పి పాఠశాలకు వితరణగా దాత బ్రహ్మశ్రీ ప్రశాంత్ శర్మ వ్యవస్థా పకులు (శ్రీ వేదజనని వైదిక , ఆధ్యాత్మిక సేవా సంస్థ) హైదరాబాద్ గారి సౌజన్యంతో 5 వేల నోటు పుస్తకాలు , క్రీడా సామాగ్రి , విద్యా సామాగ్రి పంపిణీ దాత :-ప్రశాంత్ శర్మ గారు చంద్రశేఖర్ ఆచార్య గారికి హృదయపూర్వక ధన్యవాదాలుమీ... ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఎంపిప్స్ రుద్రారం

## భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యలు పరిష్కారం..



**మోమిన్పేట్ జూన్ 16 (ప్రజా జ్యోతి)** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న భూముల సమస్యలకు భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం లభిస్తుందని తహసిల్దార్ ఎస్ రవీందర్ ఉపత హసిల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం మండలంలోని ఎంక తలదేవరంపల్లిగ్రామంలో తహసిల్దార్ రవీందర్ ఉప తహసిల్దార్ సురేష్ కుమార్ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించారు. రైతుల సమస్యలను ఏవైనా తేడాలు ఉంటే సరిచేస్తామని అన్నారు పేర్లు తప్పులు గాని ఇంకేమైనా సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించి సరిచేయడానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని రైతులందరూ తమ భూములను సరిగా ఉన్నదో లేదో చూసుకొని ఫిర్యాదు చేయగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోవర్ధన్ రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ నర్సింలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్.డిపో నుండి అరుణాచలం దైవదర్శనానికి టూర్ ప్యాకేజీ

### . డిపో మేనేజర్ మల్లేశం ...



**కల్హే ర్ 16. జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ బస్సు డిపో నుంచి ప్రత్యేక యాత్ర ప్యాకేజీ అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సు దైవ దర్శనానికి బయలుదేరడం జరిగినది.డిపో మేనేజర్ మల్లేశం జెండా ఊపి ప్రారంభించారు కాణిపాకం వేలూరు గోల్డెన్ టెంపుల్ అరుణాచలం తిరుగు ప్రయాణంలో జోగులాంబ తల్లి శక్తిపీఠం దర్శించుకొని . 18 వ తారీకు నైట్ వరకు తిరిగి చేరుకోవడం జరుగుతుంది. అని మార్కెటింగ్ సెల్ ఇన్చార్జ్ పాండు తెలిపారు. ప్రతినెల అరుణాచలం యాత్ర ప్యాకేజీ ఉంటుందని డిఎం తెలిపారు . ఇట్టి సదుపాయం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు. మొదటి అరుణ్ అరుణాచల యాత్ర కొరకు .ఇద్దరు రథసారథులు బీరయ్య బి ఎస్ రెడ్డి. ప్రయాణికులు తదితరులు బయలుదేరి వెళ్లారు

# బీసీ సంఘాల కమిటీలు ఏర్పాటు చేయాలి

### బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ కమిటీ నిర్మాణం క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. బిసీ కులాల బీసీ సంఘాల ఐకమత్యం కొరకు రాజ్యాధికార సాధనలో భాగంగా గ్రామ గ్రామాన పట్టణాల్లోనూ ప్రతి కాలనీలో బిసి సంఘాలు కమిటీలు ఏర్పాటు చేసే క్రమంలో కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బీసీ ఆఫీసులో కొండాపూర్ డివిజన్ బీసీ మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది విజయలక్ష్మి ని కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా నియామాకం జరిగింది.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి గ్రామీణ ప్రాంతమైన పల్లెటూర్ల వరకు బీసీ కమిటీలు సంఘాలు ఏర్పాటు చేద్దామని బీసీ ఐక్యవేదిక బీసీ ఫెడరేషన్ ముందుకు వచ్చింది. కొండాపూర్ డివిజన్ బీసీ కార్యకర్తలు నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచందర్ యాదవ్ బృందం పాల్గొన్నారు. వారి వారి సందేశంలో బీసీ లందరూ ఐకమత్యంతో అధికారం సాధించాలని గల్లీ నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉద్యమించి గట్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందిఅని అందరూ ఐకమత్యంతో అధికారం సాధించుకొని మన కార్పొరేటర్ మన ఎమ్మెల్యే మన ముఖ్యమంత్రి ఇలా అధికారం హస్తగతమైతే పేదరికం పోవడమే కాకుండా విద్యా వైద్యం తో పాటు తో పాటు అన్ని సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు. విద్య వైద్యం ఉపాధి రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలు తీరటానికి పోరాటం చేయాలని ఏకమై అందరు కలిసి రావాలని మన ఐకమత్యం బలమని బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్ తన ప్రసంగంలో మహిళలందరూ ఏకం కావాలని ప్రతి కాలనీలో సంఘాలు ఏర్పాటు చేయాలని కాలనీ లోఎలాంటి సమస్యలు ఉన్న కుటుంబాల పరంగా బీసీల అందరికీ మేమున్నామని ప్రభుత్వం బీసీలది అయితే అన్ని సమస్యలు తీరుతాయని గ్రామ స్థాయి నుండి హైదరాబాద్ పట్టణం వరకు బీసీ సంఘాలు ఏర్పాటు చేస్తామని అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలందరిని ఏకం చేస్తామని బీసీ సీఎం అయ్యే వరకు నిద్రపోమని ఇందులో భాగంగా మహిళలు యువత బిసి లందరూ ఏకమై ఐకమత్యంతో పోరాటంలో పాల్గొనాలని, అధికారం బహుజనులకు వచ్చేవరకు పోరాడుదామని అందరు సహకరించాలని కోరడం జరిగింది. ఓటు ఆయుధం మన ఓటు మనవాళ్ళకి వేసుకుని గెలిపించుకుందాం. స్థానిక ఎన్నికల్లో మన సత్తా చూపెడదామని పేర్కంటున్నారు బేరిరామ్ చంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ ,

అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్,బి కృష్ణ ,నర్సింగ్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ సాయిలు

మహిళా కోఆర్డినేటర్ లలితారాణి నూతనంగా నియమితులైన విజయలక్ష్మి మహిళా సంఘాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 16(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా అభిప్రాయ సేకరణ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 16(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి కెవిఆర్ కన్వెన్షన్ లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదన జాబితాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ సమావేశంలో అబ్జర్వర్స్ శ్రీమతి పారిజాత నర్సింహ రెడ్డి, దుర్గం భాస్కర్ కలిసి లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి భూపతి రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కలిసి పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో నూతన కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు..

కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను గుండెలో పెట్టుకునే పార్టీ కాబట్టి కార్యకర్తలు, నాయకులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని కోరారు.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రపంచానికె ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు..పార్టీ పదవులు అందిన, అందకపోయినా పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దు ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండి గుర్తింపుని ఇస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,బ్లాక్ నాయకులు, డివిజన్ నాయకులు, మున్సిపల్ పరిధి నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల హత్యకాండను ఆపాలి

**మోడీ ప్రభుత్వం కాల్పులు ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**చలో ఇందిరాపార్క్ మహా ధర్నాను జయప్రదం చేయాలి**


**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**

**చేవెళ్ల జూన్ 16(ప్రజా జ్యోతి):** ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న మావోయిస్టుల హత్యకాండను వెంటనే ఆపి వారితో శాంతి చర్చలు జరపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపరేషన్ ఖగార్ పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను అణిచివేత పేరిట ప్రారంభించిన యుద్ధం ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు హత్యా కాండను కూడా సాగిస్తుంది గత 17 నెలల్లో చంపివేసిన దాదాపు 540 మందిలో మూడోవంతు పైగా ఆదివాసులే ఉన్నారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాసి వేయడం జరుగుతుందని ప్రకృతి వనరులు ఖనిజ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు చేర్చడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ఈ హత్యఖండ కొనసాగిస్తుందని ఈ హత్యాకాండను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కర్రెగుట్టల ప్రాంతాన్ని వేలాదిమంది సాయుధ బలగాలు చుట్టుముట్టి నిరాయుదులుగా ఉన్న వారిని కూడా 31 మందిని అతి దారుణంగా లొంగిపోతామన్న కూడా వారిని అమానుషంగా తుపాకీ తూటాలతో బలిగోన్నారు. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను కనీసం చూడనీయకుండా వారి కుటుంబాలకు అప్పచెప్పకుండా దహన సంస్కారాలు కూడా సాయుధ బలగాలు దహనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉగ్రవాద శత్రుదేశం పాకిస్తాన్ దేశ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మాత్రం మోడీ మనసు వస్తుంది కానీ భారతదేశ పౌరులుగా పుట్టినటు వంటి మావోయిస్టులతో మాత్రం చర్చలు జరపకుండా హత్యాకాండ చేయడం దుర్మార్గమని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాంతి చర్చల కమిటీ పిలుపుమేరకు 17 న ఇందిరాపార్క్ దగ్గర మహా ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ మహా ధర్నాకు ప్రజలు కవులు కళాకారులు రచయితలు ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

వడ్ల మంజుల, లలిత శ్రీకాంత్, పెంటయ్య, నరసింహులు, యాదమ్మ, రామయ్య, తదితరులు పాల్గొన్నారు

# కశీంపూర్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్, సొసైటీ చైర్మన్ ఏంసి వైస్ చైర్మన్

**బషీరాబాద్ జూన్16ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కాసింపూర్ గ్రామ సమీపంలో రైతు వేదికలో సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి , ఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, తాసిల్దార్ షాహిదాబెగం, ఏవో పాల్గొనడం జరిగింది, రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మీకోసం నేనున్నానని వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడడం జరిగింది. రైతులకు రుణమాఫీ, ధరణి సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఆ సమస్య ఉండకూడదని అంశంపై భూభారత చట్టం తీసుకురావడం జరిగింది, దాని ద్వారా ప్రతి రైతుకు ఎంతో మేలు జరుగుతుందని సూచించడం జరిగింది. సన్నిధాన్యాన్ని బోనస్ అన్ని రకాల పంటలను మద్దతు ధర కొనుగోలు సూక్ష్మ సేంద్రియ పరికరాలు సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు, ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ ఫ్రీ, ఉచిత విద్యుత్ , సన్న బియ్యం, రైతులకు వెంటనే వారి ఖాతలో రైతు భరోసా జమ చేయడం జరుగుతుందని, రైతులకు వర్షాకాలం పంటకు సరిపడే ఎరువులను అందేటట్లు చూడాలని టెలికాన్ఫరెన్స్ లో రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అశోక్ గౌతం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**కోడంగల్ జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్ :** సోమవారం కొడంగల్ లోని మున్సిపల్ కార్యాలయంలో కోడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , పీసీసీ కమిటీ మెంబర్ ఎండి యూసుఫ్ జాతీయ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, కమిషనర్ బలరాం నాయక్ తో కలిసి మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందన్నారు,భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు అందుతాయన్నారు,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేస్తుందన్నారు, ఇవే కాక ఎన్నో ప్రజారంజక పథకాలతో పేదల కు సాయం అయితుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మున్నీర్. కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ దాము. కౌన్సిలర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సహాయంతో ప్రతి రైతు సంతోషించాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి**

**సీఎం ప్రసంగాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు**

**తాండూర్ జూన్ 16 ప్రజా జ్యోతి:-** రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క రైతు కూడా ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతు భరోసా సహాయం అందించడం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదిక భవనాలలో రైతులకు నేరుగా సమాచారం చేరవేయడం కోసం వీడియో కాన్ఫరెన్స్ కార్యమాన్ని ప్రారంభించారు. 2025 ఏడాదికి సంబంధించి వర్ష కాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేశారు. 9 రోజుల్లోగా రాష్ట్రంలోని రైతులు అందరికీ కూడ రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖిగా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన రైతువేదిక భవనాలలో రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని 6లక్షల,40,000 వేల మంది రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు. అలాగే తాండూర్ మండలం అంతారం రైతు వేదికలో సుమారు 126 రైతులు పాల్గొన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ సబ్





కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి,తహసీల్దార్ తార సింగ్, డైరెక్టర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు. ఏడిఏ రుద్ర మూర్తి, మండల వ్యవసాయ అధికారి కొమురయ్య, ఏఈవో లు శివ కుమార్, శ్రావణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



**తాండూర్ జూన్ 16 ప్రజా జ్యోతి :-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదిక భవనాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి చెప్పిన విధంగానే రైతు భరోసా నిధులు విడుదల చేశారని. పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ అయినట్లు పలువు రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతు భరోసా పథకంకు దరఖాస్తుల ఆహ్వానం

### వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్



**బషీరాబాద్ జూన్ 16ప్రజా జ్యోతి** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని మంతట్టి గ్రామ రైతు వేదిక పరిధిలోని రెడ్డి ఘనపూర్, మంతట్టి గ్రామ రైతులు ఇటీవలి కాలంలో కొత్తగా భూ కొనుగోలు చేసిన రైతులు రైతు భరోసా పథకం లబ్ధి కోసం ఈ నెల ( జూన్) 20 తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని మంతట్టి రైతు వేదిక వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకునే రైతులు కచ్చితంగా రైతు భరోసా పథకం ఫారంతో పాటు, పట్టా పాస్ పుస్తకం (పి పి బి) , ఆధార్ కార్డు మరియు బ్యాంక్ ఖాతా పుస్తకం జిరాక్స్ కాపీలను మంతట్టి గ్రామ రైతు వేదికలో సకాలంలో సమర్పించాలని తెలియజేశారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ



**దోమ జూన్ 16 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమ నేపథ్యంలో రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమంలో భాగంగా దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి విన్న పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి.రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో సోమవారం నుండి జమ అవుతున్నట్టు ముఖ్య మంత్రి ప్రకటించారు.9 రోజుల్లో మొత్తం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ప్రకటి ంచారు.ఈ కార్యక్రమం లో జిల్లా,మండల అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయినపల్లి లో మౌలిక సదుపాయాల ఏర్పాటులో

# పాలకులు విఫలం



జోనల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకుడు ఏనుగు తిరుపతి..

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్.16 ( ప్రజా జ్యోతి ):** గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతం లో డ్రైనేజీ వ్యవస్థ చిన్న బిన్నంగా ఉన్నా కూడా పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి ఆరోపించారు. ఓల్డ్ బోయినపల్లి ప్రాంతం లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు సోమవారం బిజెపి నాయకుడు తిరుపతి వినతి పత్రాన్ని అందజేశాడు అనంతరం అయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ...గత ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని,అంతేకాకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాట్లు లో పాలకుల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని అన్నారు. స్థానికంగా మ్యాన్ హొల్ ల పరిస్థితి దరిద్రంగా ఉందన్నారు. లక్ష జనాభా కలిగిన బోయిన్పల్లి డివిజన్లో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం సొంత భవనం కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు.తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు బిఆర్ఎస్,అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదప్రజల ఆరోగ్యం కోసం ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.బస్తీలలో పర్యటించగా మహిళలు,వృద్ధులు,చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితిలో వర్ణనాతీతం అని అన్నారు.ఈ డివిజన్ నుండి ప్రభుత్వానికి సుమారు 25కోట్ల రెవెన్యూ ఉందని అలాంటి డివిజన్ అభివృద్ధి పట్ల పాలకులు ఇంత నిర్లక్ష్యం వహిస్తుండడం దుర్మార్గమైన చర్య అన్నారు.వివిధ రకాల పన్నులు చెల్లించే ప్రజల కోసం పాలకులు కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందంటే రాబోయే వర్షాకాలంలో ప్రజలకు సరఫరా చేసే మంచినీటిలో డ్రైనేజీ నీళ్ల కలిసే పరిస్థితులు ఉన్నాయని అలాంటి పరిస్థితులను పాలకులు అధికారులు చూస్తూ కూడా చర్యలు చేపట్టకపోవడం దారుణమని అన్నారు.డివిజన్లోని పాలకులకు భూధందాలు,సెటిల్మెంట్లు,కబ్జాలు చేయడం తప్ప ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు.డివిజన్ పరిధిలో ఎంతో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని తెలిపారు డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు బిజెపి పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## భూ భారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే టీఆర్ఆర్




**పరిగి, జూన్ 16 (ప్రజాజ్యోతి)** మహమ్మదాబాద్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భూ భారతి – రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు హక్కు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు, సమయం వృథా అయ్యేదే తప్ప సమస్య పరిష్కారమయ్యేది కాదన్నారు. భూభారతి చట్టంతో ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే తెలిపారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శామీర్ పేట్, జూన్ 16,(ప్రజాజ్యోతి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మిక్కిలినేని మను చౌదరి నీ మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ పలువురు కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించారు. జిల్లా అభివృద్ధిలో తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మూడుచింతలపల్లి మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేశ్,తుంకి రమేశ్, గడ్డం రమేష్,రామిడి శశిదర్ రెడ్డి, నల్ల శిల్పా యాదగిరి, కొండ నరసింహ, వెంకట్ రెడ్డీ,కీసరి భానుచందర్ తదితరులు ఉన్నారు.

## హరీష్ రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, జూన్ 16 (ప్రజాజ్యోతి) :** ఈ రేస్ ఫార్ముల కేసు విషయంలో సోమవారం కేటీఆర్ విచారణలో భాగంగా, తెలంగాణ భవన్ లో కేటీఆర్ కి మద్దతు తెలిపి, బిఆర్ఎస్ పార్టీ ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి హరీష్ రావు తో పలు విషయాల పై పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గురించి చర్చించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఎదుర్కుంటాం అని, కేటీఆర్ ను అరెస్టు చేస్తే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉవ్వెత్తున ఎగిరిన పడుతుంది అని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి హెచ్చరించారు.

# అభ్యసన ఫలితాలని పొందించాలి

## జిల్లా పరిశీలన అధికారి వెంకటేశం




**మునిపల్లి జూన్ 16 (ప్రజా జ్యోతి):-** జిల్లాలో జరుగుతున్న బడిబాట కార్యక్రమ పరిశీలనలో భాగంగా సిఎంవో అధికారి వెంకటేశం మరియు మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్ లు స్థానిక మునిపల్లి ప్రాథమిక పాఠశాలని సందర్శించి బడిబాట నిర్వహిస్తున్న తీరుని పరిశీలించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఇప్పటివరకు చేరిన విద్యార్థుల సంఖ్యని అడిగి తెలుసుకుని, ఈరోజు పాఠశాలలో నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎన్ దినోత్సవం లో పాల్గొని, అన్ని తరగతుల అభ్యసన ఫలితాలు, అభ్యసన సామర్థ్యాలు,విద్యార్థులు తయారు చేసిన భోదనోపకరణాల ప్రదర్శనని పరిశీలించి ఉపాధ్యాయులకి అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యాశాఖ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో పొందుపరిచిన అన్ని కార్యక్రమాలని ఏరోజు కార్యక్రమాలు ఆరోజు విజయవంతంగా నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అన్ని మౌలిక వసతులని విద్యార్థుల తల్లిదండ్రులకు సవివరంగా తెలపాలని, మన బడులని కాపాడుకునేందుకు ఉపాధ్యాయులంతా వారి శాయశక్తులా ప్రయత్నించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యని పంచేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ మునిపల్లి ప్రాథమిక పాఠశాలలోనే దివ్యంగులకి సంబంధించిన భవిత కేంద్రం కూడా నడుస్తుందని, దివ్యంగులు ఎవరైనా ఉంటే వారు విద్యకు దూరం కాకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుని ఇక్కడ చేర్చాలని, అదే విధంగా మండలంలో ఎవరైనా అనాధ పిల్లలు గాని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న పిల్లలు గాని ఉంటే మునిపల్లిలో ఉన్న హాస్టల్ వసతిని కూడా వియోగించుకొని ఏ విద్యార్థి కూడా బడి బయట (డ్రాప్ ఔట్ లు) లేకుండా చూడాలని కోరారు..




ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ మరియు ఉపాధ్యాయులు మధురి మ,కవిత,అరుణకుమారి,చంద్రమౌళి,బుష్రా, భవిత కేంద్రం ఉపాధ్యాయులు బస్వరాజ్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీహరికి రాష్ట్ర సగర సంఘం సత్కారం



## కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన శేఖర్ సగర

**శేరిలింగంపల్లి,జూన్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, క్రీడలు, మత్సకార,యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ సగర సంఘం మంత్రికి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసింది.తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర,నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సగర లు మంత్రిని తన ఛాంబర్ లో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ బీసీల పక్షపాతిగా ఉన్న ముదిరాజు బిడ్డ డాక్టర్ వాకిటి శ్రీహరి కి క్యాబినెట్ లో స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజులలో మెజారిటీగా ఉన్న బీసీల కోసం మరో ముగ్గురికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారులకు అంత ప్రేమ ఎందుకు?


## పాలబిందెల శ్రీనివాస్ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి.

## బాచుపల్లి మండల పరిధిలోని

**కుత్బుల్లాపూర్ జూన్ 16(ప్రజా జ్యోతి)** నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లి లో జరుతున్న అక్రమ నిర్మాణాల పై మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక అక్రమ నిర్మాణలు, అక్రమ షెడ్లు, రోడ్డుల కబ్జాలు కొనసాగుతున్నాయి. అని అన్నారు. ప్రవేటు భూమి ప్రక్కన ప్రభుత్వ భూమి ఉంటే దానిని కలుపుకొని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న రెవిన్యూ అధికారులు బాచుపల్లి తహసీల్దార్ పుల్సింగ్ చౌహన్, ఆర్ఐ భాను చందర్ వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు లేదు అని అన్నారు. కేవలం



నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదని వారు ఆరోపించారు. అలాగే ఎలాంటి పర్మిషన్ లేకుండా %+%౦6 బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారి పై నిజాంపేట్ మున్సిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు. ఇప్పటికి అయినా రెవిన్యూ అధికారులు అలాగే నిజాంపేట్ మున్సిపల్ అధికారులు అక్రమ



From
Tahsildar,
Bachupally Mandal,
Medchal - Malkajgiri District.

To
The Collector & District Magistrate
Medchal - Malkajgiri District

Lr.No. B/ 236/2025 Dated: 04-03-2025

Sir,

Sub:- Prajavani- Medchal-Malkajgiri District- Malkajgiri Division Bachupally Mandal - Sy No.191 of Nizampet Village -Forwarded for taking necessary action as per rules in vogue and report compliance - Regarding.

Ref:- 1. Dist Collector, Medchal-Malkajgiri DISTRICT Lr No. Lp/728/2025 Bachuaplly (MD). DT: 19.02.2025.
2. Prajavani Petition No. MRDOM/E/2025/00009 by Palabindla Srinivas Dt:. 17.02.2025.
2. Report of the Girdawar, Bachupally Mandal, Dt: .03.2025.

&&&

I invite Kind attention to the subject and references cited Wherein District Collector Medchal - Malkajgiri District has forwarded Prajavani petitions and requested to take necessary action as per the rules in Vogue and to submit compliance report.

In this regard through reference 3rd cited The Mandal Girdawar has submitted the report that as per the compliance I and along with Mandal Surveyor was inspected the location the said land in Sy.No.191 of Govt land, Nizampet village, Bachupally Mandal was the total shed houses were build (04) and ~~the (04) shed~~ Houses were demolished with help of NMC team and work stopped immediately and at present there is no new construction if any illegal construction identified are being removed on regular basis immediately.

Hence submitted for favor of kind information.

Yours faithfully,
Tahsildar
Bachupally Tahsil

Copy to the Sri Palabindal Srinivas, for kind information.

నిర్మాణల పై వెంటనే స్పందించి కేవలం నోటీసులకే పరిమితం కాకుండా వాటి పై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తును నిరసన కార్యక్రమలు నిర్వహిస్తామని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులలో అడ్మిషన్‌కు చివరి తేదీ13 ఆగస్టు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 16 (ప్రజా జ్యోతి)** డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సుల్లో చేరడానికి చివరి తేది 13 ఆగస్టు 2025 అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు,సహాయ కేంద్రం కో - ఆర్డినేటర్ డాక్టర్. ఎస్. నర్సయ్య ఓ ప్రకటనలో తెలిపారు.ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు ఫీజు తదితర వివరాలను %షవఎంఈవ: ఽఽఽ.ఎతీఖశీబశీఅశ్రీఱఅవ.ఱఅ% లో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్,నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, తెలంగాణ ఓపెన్ ఇంటర్ పాస్ అయిన వారు, పాలిటెక్నిక్ రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సులలో 2025 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు. తెలుగు ఇంగ్లీష్ మీడియం లలో చదవవచ్చునని తెలుపుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వారు

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజు కూడా 13 ఆగస్టు 2025 వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని తెలిపారు.

మరిన్ని వివరాలకు 7382929771 ఫోన్ నంబర్ ను సంప్రదించవచ్చునని తెలియజేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ కలగానే మిగిలిపోయింది

**వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**ఆసరా పింఛనుదారులు ఏ పాపం చేశారు.?**



**యాచారం, జూన్ 15 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోయాయని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. ఆయన సోమవారం యాచారంలో మాట్లాడారు. ఆసరా పింఛనుదారులకు పింఛన్ల పెంపు పెంచుతామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని 16 నెలలవుతున్న ఇప్పటికీ వాటి ఊసే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నుంచి వికలాంగుల సంక్షేమం కోసం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకపోవడం వికలాంగుల పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజలకు గుర్తుకు వస్తున్నారని వికలాంగులు వితంతువులు వృద్ధులు మాత్రం గుర్తుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 44 లక్షల మంది పింఛన్లు పొందే వారు ఉన్నారని వారి ఓట్లు అవసరం లేదా అన్నది గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్లు పెంచుతామని చెప్పిందని పింఛన్ల పెంపు నేటికీ అమలు కాకపోవడం ఆసరా పింఛన్దారులు ఏ పాపం చేశారో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా ఓట్లు దండుకోవడానికి సామాన్య ప్రజల్ని మభ్యపెడుతున్నారు కానీ వికలాంగుల పెన్షన్లు పెంచకపోవడం బాధాకరమన్నారు. పింఛన్లు పెంచకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగుల సత్తా ఏమిటో చూపి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని అన్నారు.

## హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



**అబ్దుల్లా పూర్ మెట్టు జూన్ 16 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ కోర్సులకు ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ కోర్సులలో అడ్మిషన్ కోసం దోస్త్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని దోస్త్ మూడవ దశ దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల19 తో ముగుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో బి.ఎ,బీకాం,బీఎస్సీ ఫిజికల్ సైన్స్ ,బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బిబిఏ – బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.దోస్త్ సహాయ కేంద్రం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రతి రోజూ పని చేస్తుందని తెలిపారు.పూర్తి వివరాలకు దోస్త్ సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహా (9948985954),టెక్నికల్ అసిస్టెంట్ కె.వినయ్ కుమార్ (9666 338001) ను ఫోన్ నెంబర్ ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# రైతు నేస్తం రైతులకు ఎంతో మేలు

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**







**చేవెళ్ల జూన్ 16(ప్రజా జ్యోతి):** యు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో రైతు వేదికలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, అధికారులు రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు. అనంతరం రైతులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు వాన కాలం భరోసా అందుతుందన్నారు. వ్యవసాయంలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, అభ్యుదయ రైతుల ద్వారా తరగతులు నిర్వహించి పంటల సాగు, మెళకువలు, యాజమాన్య పద్ధతులను, చీడపీడల నివారణ చర్యలను రైతులకు వివరిస్తున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. నూతన వ్యవసాయ సమాచారాన్ని రైతులకు చేరవేస్తున్నారు. డిజిటల్ ప్లాట్ఫామ్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతోంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం అయ్యే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, ఎమ్మార్వో కృష్ణయ్య, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి,మంగలి యాదగిరి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్ల మహేష్, రవీందర్, నరేందర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, విస్తరణ అధికారులు, ఆశా వర్కర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం నామకరణంతో పదివేల మొక్కలు నాటాలి

**బషీరాబాద్ మండల్ బిజెపి ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్**

**బిజెపి మండల అధ్యక్షుడు జగన్ ముదిరాజ్**



**బషీరాబాద్ జూన్ 16 ప్రజా జ్యోతి** ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాల పూర్తయినందున సుపరిపాలన దినోత్సవం లో భాగంగా తల్లికి వందనం నామకరణంతో పదివేల కోట్ల మొక్కలను నాటాలని బషీరాబాద్ మండల్ ఇన్చార్జి బంటారం భద్రేశ్వర్, బషీరాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ అన్నారు, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు జాతీయవాదులు అందరూ తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరు ఐదు మొక్కల చొప్పున, సుమారు పదివేల కోట్ల మొక్కలను నాటాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా సోమవారం రోజు బషీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో తల్లికి వందనం పేరుతో మొక్కలు నాటడం జరిగింది భారతీయ జనతా పార్టీ వివిధ గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలు మరియు ప్రవేశపెట్టిన పథకాలు వాటి రూపకల్పన ప్రజలకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, రాఘవేందర్ రాజ్ కుమార్ కులకర్ణ వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అమాయక ప్రజలపై దాడులు

**-కులం పేరుతో దూషించడంపై సిఐటియు సీరియస్**



**తాండూర్ జూన్ 16 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం చెనిగేష్ పూర్ గ్రామానికి చెందిన ఎరుకల శారద, బస్వరాజ్ కుటుంబంపై దాడి చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవా లని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్ గేష్ పూర్ గ్రామానికి చెందిన ఎరుకల కుటుంబంపై దాడి చేసి దౌర్జన్యంతో కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అట్టి వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోద్ చేసి చట్టపరంగా చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు తాండూర్ మండల నాయకులు వెంకటేష్ కృష్ణ, చంద్రప్ప, సాయిలు, బాధితులు శారద, బస్వరాజ్, లక్ష్మి, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం



- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ మండలానికి చెందిన 6 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

జూన్ 16(ప్రజా జ్యోతి) శంషాబాద్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని పాలమాకుల,పెద్దషాపూర్,అల్లికోల్ తాండ,రామంజాపూర్,సుల్తాన్ పల్లి,శంకరాపురం గ్రామాలకు చెందిన 6 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడు తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ దవనాకర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, గుడాల కృష్ణ గౌడ్, దండు ఇస్తారి,రామ్ గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ గౌడ్, శివరాం నాయక్, ఆనంద్,ప్రభాకర్ గౌడ్, శ్రీశైలం, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నేపథ్యం కలిగిన సినిమా నా లల్లి మూవి



మొయినాబాద్:జూన్ 16 (ప్రజా జ్యోతి ) అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే సినిమా ప్రజల ముందుకు వస్తున్నట్లు నేను నా లల్లి సినిమా డైరెక్టర్, ప్రొడ్యూసర్ ఎన్ఎన్ఆర్ చౌదరి పేర్కొన్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్ షూటింగ్ పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. నగర శివారు మొయినాబాద్ పురపాలక పరిధిలోని ఎన్కేపల్లిలో జరుగుతున్న నేను నా లల్లి షూటింగ్ జరుగుతుండడంతో ఆయన అక్కడే విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ సినిమా కుటుంబ నేపథ్యం కలిగిన మూవీ అని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సినిమాను ఆదర్శిస్తారనే నమ్మకం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ షూటింగ్ నగర శివారులోని చేవెళ్ల, పరిగి, వికారాబాద్ ప్రాంతాల్లో చిత్రికరిచడం జరిగిందని చెప్పారు.

ఈ బృందంలో తస్లీమ్, ఎన్ఎన్ఆర్ చౌదరి, పద్మ జయంతి, హేమ సుందర్, షియాజ్ షిండే, శ్రీనివాస్ చారి, మెండం శ్రీధర్, సాంబ శివరావు, నాని పండు కపిల్, రాజా, తదితరులు చిత్ర బృందం పాల్గొన్నారు.

# కల్హేర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మిక తనఖీ.



కల్హేర్ 16. జూన్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ పోలీస్ స్టేషన్ను సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కల్హేర్ ను తొలిసారిగా సందర్శించారు. అనంతరం స్థానిక ఎస్సై వెంకటేశం మరియు, సిబ్బందితో స్థానిక పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి, క్రైమ్ పెండింగ్ కేసులు పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ సందర్శించిన సమయంలో నారాయణఖేడ్ డి. ఎస్. పి.వెంకట్ రెడ్డి ఉన్నారు.

# సీసీ కెమెరాలకు కేబుల్ వైర్,ఉచిత నెట్ అందిస్తా

**వైబ్ టెలికం ప్రైవేట్ లిమిటెడ్ ప్రొప్రైటర్ నారాయణ దామోదర్**



చేవెళ్ల జూన్ 16(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాలలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం "వైబ్ టెలికం ప్రయివేట్ లిమిటెడ్" నిర్వాహకులు నారాయణ, దామోదర్ రెడ్డిలను సీసీ కెమెరాలకు ఉచితంగా కేబుల్ వైర్, నెట్ సౌకర్యం కల్పించామని సీఐ కోరగా వెంటనే నారాయణ దామోదర్ సీసీ కెమెరాల ఏర్పాటుకు కావలసిన కేబుల్ వైర్ ఉచిత నెట్ కనెక్షన్ సర్వీస్ కూడా ఇస్తామని హామీ ఇచ్చారు.సీసీ కెమెరాలకు సహాయ సహకారాలు అందిస్తానన్న నారాయణ దామోదర్ రెడ్డిలకు సీఐ కృతజ్ఞతలు తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని సీఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ . కల్హేర్ పంచాయత్ సెక్రెటరీ కృష్ణ చారి...

**లబ్ధిదారులు ఉత్సాహంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు**





కల్హేర్. 16. జూన్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో నూతన ఇంద్రమ్మ గృహ సముదాయానికి భూమి పూజ నిర్వహించి లబ్ధిదారులకు అందించడం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవడంలో మొదటి వరుసలో ఉందని. ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని గత ప్రభుత్వాల ద్వారా లబ్ధి పొందని లబ్ధిదారులకు. ప్రభుత్వం ద్వారా పది సంవత్సరాల నుంచి ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం ద్వారామొదటి విడతా లో మంజూరైనా లబ్ధిదారులకు సోమవారం భూమి పూజలు చేయడం జరిగింది.మ్మెల్యే. డ్రా. పి. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మార్కౌట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లోపంచాయతీ కార్యదర్శి కృష్ణంచారీ మండలం మాజీ కో అప్షన్ సభ్యులు ఏం. ఏ.. సర్దార్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. దేవదాస్. పాక్స్ మాజీ చైర్మన్. ఎం. విర్ శెట్టి. నీటిసంగం మాజీ చైర్మన్. పి. వెంకటరెడ్డి. ఇందిరమ్మ కమిటీ సభ్యులు . కేశవ్ గౌండ. మహేష్. జి. రఘూవిర్,కే. గంగారాం. భాషయ్య, కే. రమేష్, జి. సాయిలు.లబ్ధిదారులు పాల్గొన్నారు

## తెలంగాణలోని మైనారిటీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ చేయూత...

**కల్వూర్ 16 జూన్ ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో ని బలహీన బడుగు బీద ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకునే విద్యార్థులకు 'సీఎం ఓవర్సీస్ స్కాలర్.' ద్వారా చేయూతనిస్తోంది.

స్కాలర్షిప్కు ఎంపికైన రాష్ట్రం నుంచి 500 మంది విద్యార్థులకు రూ.20 లక్షల ఆర్థిక .ముఖ్యమంత్రి సహాయం అందిస్తుంది. అర్హులైన విద్యార్థులు అమెరికా, యూకే వంటి దేశాల్లో చదువుకోవచ్చు. 2024/25 ఏడాదికి గానూ అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతోంది. జూన్ 30వ తేదీ దరఖాస్తు చేసుకోవడానికి చివరి రోజుగా ప్రకటించింది. రాష్ట్ర మైనార్టీ విభాగము లేక జిల్లా మైనార్టీ విభాగం అధికారులను సంప్రదించి ముఖ్యమంత్రి సహాయ ఓవర్సీస్ స్కాలర్షిప్ కొరకు అధికారుల యొక్క సేవలను ఉపయోగించుకోవాలలి.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు బోధిస్తున్నాం

### ప్రభుత్వ పాఠశాలలో విద్య ముద్దు

### ప్రైవేటు పాఠశాలల విద్య వద్దు

**రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ్**




**రాయపోల్ జూన్ 16 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన విద్య అందిస్తున్నాం కాబట్టే ప్రైవేటు పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు అడ్మిషన్ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం 350 కి పైగా విద్యార్థులు ఉంటారని, పాఠశాల పీఎంశ్రీ పాఠశాలగా ఎంపికైనందున అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్, గ్రంథాలయం, ఏఐ టెక్నాలజీతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అలాగే పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ముగ్గురు,నలుగురు చొప్పున అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే విశాలమైన క్రీడా ప్రాంగణంలో విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం వ్యాయామ ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లలను చదివించి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు సూచించారు. సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని మీ పిల్లల భవిష్యత్తుకు నమ్మకమే పెట్టుబడిగా విద్యాబోధన చేస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు మా పాఠశాలలో చేర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యుడి నిర్లక్ష్యంతో జిమ్ కోచ్ మృతి..

### మృతుడు జ్ఞానేశ్వర్..

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్.16 ( ప్రజా జ్యోతి ):** ఆర్ఎంపి వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా సోమవారం జిమ్ కోచ్ మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ బొల్లారం రీసాలబజార్లో చోటు చేసుకున్నది .పోలీసులు తలిపిన వివరాల ప్రకారం .. జిమ్ కోచ్ జ్ఞానేశ్వర(24) ఆదివారం రాత్రి ఫ్రెండ్స్ తో కలిసి బిర్యాని తిన్నాడు ఆతరువాత ఇంటి వద్దకు వచ్చిన అనంతరం ఛాతీలో నొప్పి రావడంతో స్థానిక ఆర్ఎంపి వైద్యుడు వంశీ క్లినిక్ వద్దకు వెళ్లాడు.మృతుడిని పరిశీలించిన ఆర్ఎంపి వైద్యుడు జిమ్ కోచ్ కు గ్యాస్ట్రిక్ సమస్య అని ఒక ఇంజక్షన్ ఇచ్చి పంపించాడు.మృతుడు క్లినిక్ నుంచి ఇంటికి వెళ్లిన కొద్ది సేపటికే ఇంటి వద్ద కుప్ప కూలిపోయాడని వెంటనే అతన్ని స్థానిక కంటోన్మెంట్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు అతనికి సరైన ఆక్సిజన్ అందకపోవడం వల్లనే మృతి చెందినట్లు ధృవీకరించారు.దీంతో కోపోద్రిక్తులైన మృతుని




కుటుంబ సభ్యులు,బంధువులు క్లినిక్ వద్దకు చేరుకొని పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు.ఆర్ఎంపి వైద్యునికి అనుభవం లేకపోవడం నిర్లక్ష్యం వహిస్తు ఇంజక్షన్ చేయడం వల్లనే జ్ఞానేశ్వర్ మృతి చెందాడని బంధువుల ఆరోపించారు.ఆర్ఎంపి వైద్యుడిపై హత్య కేసు నమోదు చేయాలని బంధువులు డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న బొల్లారం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి బంధువులు,కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్ఎంపి వైద్యుడిని బొల్లారంలో అదుపులోకి తీసుకున్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆర్ఎంపి వైద్యునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.రాష్ట్రంలోఅనేక సందర్భాలలో ఆర్ఎంపి వైద్యుల నిర్లక్ష్యం వైద్యంతో సామాన్యులు మృతి చెందుతున్నారని ప్రభుత్వం,సంబంధిత వైద్య అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.ప్రభుత్వం వైద్య ఉన్నతాధికారులు ఇలాంటి ఆర్ఎంపి వైద్యుల పట్ల కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మాలల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

### మాల మాహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్

### పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర కరపత్రం విడుదల



**చేవెళ్ల జూన్ 16(ప్రజా జ్యోతి):** మాలల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి కేంద్రంలో పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర కరపత్రం మాల మహానాడు శంకర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపై పక్షపాత వైఖరిని వీడాలి అన్నారు. మాలలు ప్రతి గ్రామంలో చైతన్యం కావాలని గ్రామ కమిటీలు,మండల కమిటీలు వెయ్యాలని రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను మాలలు కోల్పోతున్నారు. ఒకవైపు మాలలపైన దాడులు పెరుగుతున్నాయి మరోవైపు మాలలపై విష ప్రచారం జరుగుతుంది. కాబట్టి మాలలంతా ఐక్యమై మరో హక్కుల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఉనికిని కోల్పోతున్న మాలలు మౌనంగా ఉంటే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మాలల సమస్యల పైన పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్ధ, మాల మహానాడు శంకర్ పల్లి మండల అధ్యక్షుడు యన్ .వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం. మల్లికార్జున ఉపాధ్యాయులు రాములు, అశోక్, మరియు శంకర్ , ఎం నరసింహులు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## సానిటరీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేయాలి

### కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### మైలార్దేవుపల్లి డివిజన్లో జిహెచ్ఎంసి సానిటరీ సిబ్బంది స్పెషల్ డ్రైవ్



**రాజేంద్రనగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి)** సానిటరీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలో ముందస్తు వర్షాకాలం వస్తుండడంతో జిహెచ్ఎంసి అధికారులు నిర్వహించిన శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.


ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిదిలో ఉన్న రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ జిహెచ్ఎంసి సిబ్బందికి, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.వ్యర్థ పదార్థాలు, మట్టి కుప్పలు ఉండకుండా, ప్రతి రోడ్డు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా మురుగునీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని కాలనీలు క్లీన్ అండ్ గీన్గా ఉండేలా చర్యలు తీసుకుని, ఆదర్శవంతమైన డివిజన్గా మైలార్దేవుపల్లి డివిజన్ ను తీర్చిదిద్దాలని, జిహెచ్ఎంసి సిబ్బంది, అధికారులను సూచించారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు రజనీకాంత్, నరసింహారెడ్డి, శేఖర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్,నాయకులు ఆడికే జనార్ధన్, జోగి రవి, రావుల భాస్కర్, నరసింహ, సంతు గౌడ్,మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, కిరణ్ శంకర్ మజార్,ప్రభుదాస్, రమేష్, రాజు స్వామి,వెంకట్ రెడ్డి, రామ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య**

**గ్రామాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు**



**చేవెళ్ల జూన్ 16(ప్రజా జ్యోతి):** భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ధ్యేయమని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో తాసిల్దార్ ఆధ్వర్యంలో మల్కాపూర్ వార్డులో నాయబ్ తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. దేవుని ఎర్రవల్లి వార్డులో 24 ఫిర్యాదు దరఖాస్తులు, మల్కాపూర్ వార్డులో 20 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యమని అన్నారు. గ్రామాలలో ప్రజలు భూ సమస్యలు పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలనుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మాసన్న గారి మాణిక్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, జంగారెడ్డి, కరికే శ్రీనివాస్, మాణిక్య రెడ్డి, మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, ఎదిరే రాములు, నరేందర్ గౌడ్, కృష్ణ, వెంకటయ్య, మల్లేష్, రమేష్ ఎండి ఉస్మాన్ మంగలి నరసింహులు,


రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామాలు చేవెళ్ల పరిధిలో కేసారం, అల్లవాడ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కావున గ్రామ ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పలు సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు




**శేరిలింగంపల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి):** ప్రజా వాహిని కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ కి పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.గత గురువారం కురిసిన భారీ వర్షానికి తారానగర్,లోతట్టు ప్రాంతాలు,డివిజన్లోని అన్ని కాలనీలలో చాలావరకు జలమయమైనవి దీనికి ప్రధాన కారణం గతంలో జిహెచ్ఎంసి నిర్వహించినటువంటి మెన్షన్ టీం గాని స్టాటిక్ టీమ్ గాని లేకపోవడం వల్లనేనని కాలనీ ప్రజలు మా దృష్టికి తేవడంతో అదే విషయం సోమవారం ప్రజావాహిని లో కమిషనర్ దృష్టికి తేవడం జరిగింది ఇలా ఉండడానికి కారణం జిహెచ్ఎంసి, హైడ్రా,వాటర్ వర్క్స్ ఈ ముగ్గురి కోఆర్డినేషన్ లేకపోవడం వల్లనేనని పోరెడ్డి బుచ్చిరెడ్డి విమర్శించడం జరిగింది, కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి,సీనియర్ నాయకులు వనం శ్రీనివాస్ గుప్త,చిన్నం సత్యనారాయణ,పాతూరి నారాయణ రెడ్డి,చంద్రమౌళి గౌడ్,భవనంబుషి, జీఎన్ రెడ్డి,రమేష్, వీరుపాలు,రామకృష్ణ, సుబ్బారెడ్డి,సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఫాదర్స్ డే చిత్రాన్ని ప్రారంభించిన డాబర్ సియెన్స్



**హైదరాబాద్, జూన్ 16 (ప్రజా జ్యోతి):** ఫాదర్స్ డే సందర్భంగా న్యూట్రాస్యూటికల్, వెల్నెస్ రంగంలోకి కంపెనీ కొత్త వ్యూహాత్మక ప్రయత్నంగా సియెన్స్ 'కాంప్లిమెంట్స్ హి నెవర్ హియర్డ్' అనే హృదయాన్ని కదిలించే ఫాదర్స్ డే చిత్రాన్ని ప్రారంభించిన్నట్లు డాబర్ ఇండియా లిమిటెడ్‌లోని కస్టమర్ మార్కెటింగ్, ఈకామ్ ఇన్నోవేషన్స్ హెడ్ ప్రత్యూష్ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రచారం సంభాషణను శారీరక ఆరోగ్యం నుండి భావోద్వేగ దృశ్యమానతకు మార్చడం ద్వారా స్వీయ సంరక్షణ ఆలోచనను పునర్ నిర్వచిస్తుందన్నారు. డాబర్ ఇండియా లిమిటెడ్ ఆర్గనైజ్డ్ ట్రేడ్ సౌత్ బిజినెస్ హెడ్ స్మెర్త్ ఖన్నా మాట్లాడుతూ ఈ శక్తివంతమైన చిత్రాన్ని సియన్స్ కోసం డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ అయిన సోషియోహబ్ డాబర్ రూపొందించి అమలు చేసిందన్నారు. ఈ భావనను అంకుర్ అగర్వాల్ అభివృద్ధి చేయగా నవ్య చతుర్వేది రచన, దర్శకత్వం వహించారని తెలిపారు.

## భర్తపై కోపంతో పిల్లలతో ఇంటి నుండి వెళ్లిపోయిన భార్య



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 16 (ప్రజా జ్యోతి)** భర్త పై కోపంతో భార్య పిల్లలతో సహా ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్పేట్ సాయి నగర్ కాలనీకి చెందినతుమ్మలపల్లి రవీందర్ రెడ్డి కి మానసా అనే మహిళతో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి సుశ్రుత (18)తేజస్వి (16)ఇద్దరు కూతుర్లు.ఈ క్రమంలో తుమ్మలపల్లి రవీందర్ రెడ్డి గత నెల రోజుల క్రితం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి కి పని నిమిత్తం వెళ్ళాడు.పది రోజుల అనంతరం తన భార్యకు ఫోన్ చేసి వేసవికాలం సెలవులు ఉన్నాయి కదా పిల్లలని తీసుకొని వాళ్ల సొంత ఊరు నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రేవల్లి గ్రామానికి వెళ్ళమని చెప్పాడు.అందుకు మానస తను అక్కడికి వెళ్ళనని ఇక్కడే ఉంటానని చెప్పింది.దీంతో రవీందర్ రెడ్డి కి కోపం వచ్చి మానసకు డబ్బులు పంపించడం ఆపేశాడు.ఈ నెల 11న రవీందర్ రెడ్డి మానసకి ఫోన్ చేసి తాను ఇంటికి వస్తున్నాను అని చెప్పిమధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది.తన భార్యపిల్లల గురించిఇంటి యజమానిని అడుగగా వాళ్లు బట్టలు సర్దుకొని వెళ్లిపోయారని సమాధానం చెప్పాడు.వాళ్లు తిరిగి వస్తారని ఎంతగా ఎదురుచూసిన రాకపోవడంతో బంధువుల ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో పరిచయస్తుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## అధికారులు డివిజన్లలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జూన్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా ప్రజావాణి కార్యక్రమం సాగుతుందని,నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఐఏఎస్ హేమంత్ భోర□డే తో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా వచ్చేది వర్షాకాలం కనుక డ్రైనేజీ,రోడ్లు,సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏమైనా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు,అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## నూతన గ్రహ సముదాయ ఇంద్రమ్మ ఇండ్ల శంకుస్థాపన: ఎంపీడీవో రమేష్ బాబు



**కల్హ్ ర్. 16.జూన్. ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన .కల్హేర్ లోని మాసన్‌పల్లి గ్రామంలో మార్క్ అవుట్ ఇవ్వబడింది మాసన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ. కల్హారే మండల ఇంద్రమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు గ్రామ నాయకులతో పాల్గొన్నారు. లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వబడింది. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని బలహీన బడుగు వర్గాల ఇల్లు లేని బీద ప్రజలు ఉపయోగించుకోగలరు తెలిపారు

## ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే నిలయాలు ఆలయాలు

**మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం**



యాచారం, జూన్ 16 (ప్రజాజ్యోతి): ఆలయాలు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే నిలయాలు అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మాల్ లో బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీనివాస్ రూ. లక్ష విరాళం ఆలయ నిర్మాణ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. దేవాలయాల నిర్మాణాల వల్లే మానవ మనుగడకు ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఆలయ నిర్మాణంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో బేడా బుడగ జంగాల కులస్తులకు అండగా ఉంటానని అన్నారు. మాల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి. విరాళం అందజేసిన శ్రీనివాస్ కు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్, బేడ బుడగ జంగాల సంగం అధ్యక్షులు కడమంచి రాజు, ఉపాధ్యక్షులు ఆన రాశి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన ఆలోచన సాధన సమితి జండా ఆవిష్కరణ వేడుకలు




సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.16 ( ప్రజా జ్యోతి ): బీసీ ల ను చైతన్యం చేస్తూ బీసీ ల దే రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన మన ఆలోచన సాధన సమితి జండా ఆవిష్కరణ వేడుకలు సోమవారం ఓల్డ్ బోయినపల్లి లోని హస్మత్ పెట్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జండాను మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా అందరికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ నేపథ్యం లో అయన మాట్లాడుతూ .. బీసీ ల చైతన్యం రాజ్యాధికారమే ధ్యేయంగా ఈ సాధన సమితి ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . రానున్న రోజులలో ఈ సాధన సమితిని మరింత బలోపేతం చేస్తాము అని అన్నారు , అన్నికులా కలుపుకుంటూ పోయి రాజాధికారం కోసం యాత్రలు చేపడుతామని అన్నారు

కార్యక్రమంలో రాసమళ్ళ క్రిష్ణమూర్తి,గడప నర్సింహులు,బొమ్మరబోయిన కృష్ణ గంగపుత్ర,బెజ్జంకి రమేష్ చారి, అహ్మద్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ గౌడ్, సత్తయ్య, మెట్టు సాలమ్మ,హర్షిత్ మణి తదితరులు పాల్గొన్నారు.

# రామ్ నాయక్‌ను అభినందించిన సీఎం, మంత్రులు

**గద్దర్ అవార్డుల ప్రధాన మహోత్సవ జ్ఞాపికను రూపొందించిన రామ్ నాయక్**





హైదరాబాద్, జూన్ 16 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ తెలుగు సినీ అవార్డుల ప్రధాన మహోత్సవ జ్ఞాపికను రూపొందించిన ప్రముఖ కళాకారుడు రామ్ నాయక్ ను అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ దిల్ రాజు చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. రామ్ నాయక్ రూపొందించిన జ్ఞాపికను ప్రత్యేకంగా అభినందించారు. రామ్ నాయక్ అనేక అంతర్జాతీయ వేదికల మీద తెలంగాణ కళారంగాన్ని తన ఆర్ట్ ద్వారా యావత్ ప్రపంచానికి తెలియజేశారని, అమెరికా, లండన్, కెనడా, దుబాయిలో అనేక అంతర్జాతీయ వేదికల మీద తను గీసిన బొమ్మలు కోట్లాదిమంది జీవితాలను ప్రభావితం చేసాయన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యుడుగా ఉండి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అంతర్జాతీయ పర్యావరణవేత్త అధ్యక్షులు భద్ర సూచన సలహాలు పాటిస్తూ ఈ స్థాయికి ఎదిగానని గుర్తు చేసుకున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి): ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సోమవారం రాష్ట్ర సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర పశువర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ, క్రీడలు, యువజన సర్వీసుల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను కలిసి పూల బుకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రామచంద్ర నగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం పూర్తిగా గ్రామీణ ప్రాంతమని ఆ ప్రాంతంలో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ప్రజలు జీవనోపాధి కొనసాగిస్తున్నారు. వారికి పాడి పరిశ్రమ నుండి మత్స్యశాఖ నుండి రావలసిన సౌకర్యాలను సకాలంలో అందే విధంగా చూడాలని, అంతేకాకుండా మైలార్దేవపల్లిలో నిర్మించిన ఇండోర్ స్టేడియంలో మౌలిక వసతులు కల్పించాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరినట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ



కేశంపేట జూన్ 16 ( ప్రజా జ్యోతి): కేశంపేట మండల కేంద్రంలోని మెన్ కూడలిలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమాన్ని తాజా మాజీ జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ వీరనారీ చాకలి ఐలమ్మ పోరాటం మరువరానిదని ఆమెను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు

ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వరప్ప మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులు 9 రేకుల కరుణాకర్ రెడ్డి లంకల సురేష్ రెడ్డి మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ అల్లం హనుమంత్ రెడ్డి తో పాటు నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాలపనులను వేగవంతం చేయాలి

**డిఈఈ శ్రీనివాస్ రెడ్డి**



రాయపోల్ జూన్ 16 ప్రజా జ్యోతి: రాయపోల్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న కేజీబీవీ పాఠశాల భవనం తొందరగా పూర్తి చేయాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలకు సొంత భవనం గత ప్రభుత్వమే మంజూరు చేసిన పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ పనులు మాత్రం నత్త నడకన నడుస్తున్నాయన్నారు. భవనం నిర్మాణ పనులలో నాణ్యత తగ్గకుండా తొందరగా పూర్తి చేయాలని సదర్ కాంట్రాక్టర్ ను హెచ్చరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేజీబీవీ పాఠశాల ప్రైవేట్ భవనంలో కొనసాగుతుందని అందులో విద్యార్థులకు తరగతి గదులు, డైనింగ్ హాల్, హాస్టల్ విడివిడిగా లేకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని గ్రామస్తులు ఉపాధ్యాయులు సొంత భవన నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులకు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. కాబట్టి సదరు కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఏఈఈ, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.